TIMES OF VARTHA (02-06-2025)MADKMADKA_nelgiri main pages (13-02).qxd 6/2/2025 1:44 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజులా దాసు

తెలంగాణ సోమవారం, 02 - జూన్ - 2025 సంపుటి : 16 సంచిక : 307 పేజీలు 08 వెల : 6/-


## బిజెపి తప్ప తెలంగాణను ఏ పార్టీ కాపాడలేదు

**కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**



**హైదరాబాద్:** కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మరోసారి కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలపై విమర్శల వర్షం కురిపించారు. దేశాభివృద్ధిపై చర్చకు సిద్ధమంటూ కాంగ్రెస్‌కు కిషన్‌రెడ్డి సవాల్ విసిరారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టాయని ఆయన మండిపడ్డారు. తెలంగాణ అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో అవినీతి కేంద్రీకృతం జరిగిందని.. కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతి వికేంద్రీకరణ జరుగుతోందన్నారు. కాంగ్రెస్ అధిష్ఠానానికి డబ్బులు తెలంగాణ నుంచే వెళుతున్నాయని పేర్కొన్నారు.

## రష్యా ఎయిర్‌బేస్‌పై ఉక్రెయిన్ దాడులు

**40 విమానాలు ధ్వంసం .. సైబీరియా హిట్**



**కీవ్ :** రష్యాలోని సైబీరియా ప్రాంతంలో ఉన్న రష్యా వైమానిక స్థావరంపై ఉక్రెయిన్ డ్రోన్లు ఆదివారం భీకర దాడికి దిగాయి. కనీసం 40 విమానాలు ధ్వంసం అయ్యాయి. అదును చూసుకుని , అత్యంత వ్యూహాత్మకంగా రష్యాపై ఉక్రెయిన్ ఎదురుదాడి జరిపింది. ఎయిర్‌బేస్‌పై మారుమూల ప్రాంతం నుంచి ఉక్రెయిన్ వైమానిక దాడి జరిపిందని ఇరుకుస్క్ ప్రాంత రష్యన్ గవర్నర్ నిర్ధారించారు. ఈ ప్రాంతంలోని శ్రిద్నీ గ్రామం శివార్లలో సైనిక స్థావరం ఉంది. ఉక్రెయిన్‌కు చెందిన సెక్యూరిటీ సర్వీస్ (ఎస్‌బియు) ఈ భారీ స్థాయి సైనిక చర్యకు పాల్పడిందని,

మిగతా 8లో..

## సీఎంకి ఎమ్మెల్సీ కవిత బహిరంగ లేఖ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



జీహెచ్ఎంసీ మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్స్ వెహికల్స్ టెండర్స్ వివాదంపై సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్సీ కవిత లేఖ రాశారు. జీహెచ్ఎంసీలోని 150 డివిజన్లలో మాన్ సూన్ ఎమర్జెన్సీ టీమ్స్, ఇన్ స్టంట్ రిపేర్ టీమ్స్‌కు సంబంధించిన పనులు చేపట్టేందుకు పిలిచిన టెండర్లలో స్థానిక కాంట్రాక్టర్లకు నష్టం వాటిల్లుతోందని ఆమె లేఖ ద్వారా సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈ పనులు చేపట్టేందుకు గతంలో కేవలం ఐదు నెలల కోసం టెండర్లు పిలువగా, ఈసారి మూడేళ్ల కాలపరిమితికి టెండర్లు పిలిచారని పేర్కొన్నారు. ఈ పనులు చేపట్టేందుకు వినియోగించే వాహనాల్లో కొన్ని స్పెసిఫికేషన్స్ ఉండాలనే

మిగతా 8లో..

### చిట్ చాట్ల జాగృతి కల్వకుంట్ల

# కవిత రాజకీయ దారేటు?

- బిజెపి,టిడిపి,జనసేన ఆపరేషన్ క్లీన్‌లో భాగంగా చర్చకు దారి తీసిన కవిత లేఖాత్రస్తంమా? కాంగ్రెస్ పన్నాగామా?
- హరీష్, కేటీఆర్ సంతోష్ లపై విమర్శలు రాజకీయ డైవర్షన్ రాజకీయాలకు, మీడియా దృష్టి మేల్చేందుకేనా !
- పార్టీలోని అసంతృప్తులను గుర్తించుకునేందుకైనా??
- కవిత వ్యవహారశలిపై కెసిఆర్ వేచి చూసే ధోరణి పార్టీ చీలికకు దారి తీయనున్నదా?
- సొంత ఎజెండా లేదంటూనే కవిత కొత్త పార్టీ పెడితే షర్మిల ఫ్లాప్ షో గా కవిత మిగిలిపోనున్నదా?

టైమ్స్ ఆఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి ఖాజా భాయి

బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ కూతురు కల్వకుంట్ల కవిత లేఖ వివాదం, బిజెపి పట్ల చూపుతున్న స్లీపర్ సెల్ అభిమానం తెలంగాణ రాజకీయాలలో గత కొంతకాలంగా హాట్ టాపిక్ ఆ మారుతున్న విషయం పాఠకులకు విధితమే. చిట్ చాట్‌ల పేరిట, తనకంటూ ప్రత్యేకమైన జెండా లేదంటూనే కవిత వ్యూహాత్మకంగా లేవనెత్తుతున్న అంశాలు, రోజుకో మలుపు తిరుగుతున్నాయి. తన తండ్రి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ఈగ వల్ల అంటూనే పరోక్షంగా హరీష్ రావు, కేటీఆర్ సంతోషల వ్యవహార శైలిని ఎండగట్టుత్తు మీడియా దృష్టిని ఆకర్షింప చేస్తుంది. ఇదిలా ఉండగా టిఆర్ఎస్ చరిత్రలో ఎన్నడు లేని విధంగా 2023 జరిగిన ఎన్నికల టిఆర్ఎస్, కెసిఆర్ కుటుంబం అధికారానికి దూరంగా కావడం, 2024లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ, బిజెపితో కుదుర్చుకున్న లోపాయికారి ఒప్పందం మూలానా ఎంపీ సీట్లు కోల్పోవడం, కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన అనంతరం అనుసరిస్తున్న విధానాల కారణంగా ప్రజలు మళ్ళీ బిఆర్ఎస్ వైపు చూడటం, ఈ తరుణాన కవిత లేఖ లిక్ వెనుక స్వయాన కెసిఆర్ లేదా బిఆర్ఎస్ హై కమాండ్ నాయకుల హస్తం ఉండవచ్చని కొందరు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అంతేగాక పార్టీలో అంతర్గతంగా నెలకొని ఉన్న అసంతృప్తిని బయటకు తీసుకొచ్చి దాన్ని నియంత్రించేందుకు లేదా అధికార పార్టీ నాయకుల దృష్టిని మరల్చేందుకేందుకేనా లేక అధికార పార్టీ నిత్యం, ఫోన్ టాపింగ్ కేసు, కాలేశ్వరం ప్రాజెక్టు వివాదం,వంటి సమస్యల దృష్టి మరల్చేందుకేనా అంటూ అనుమానాలను రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కెసిఆర్ తర్వాత పార్టీక వ్యూహకర్త హరీష్ రావు, కేటీఆర్, కవిత మధ్య విభేదాలు సృష్టించి ప్రజల అభిమానం ఉన్న టిఆర్ఎస్ పార్టీని బలహీనపరిచేందుకు కాంగ్రెస్ చేస్తున్న ప్రయత్నంలో భాగమా అని కొందరు 2022లో చోటు చేసుకున్న పరిణామాలను గుర్తు చేస్తున్నారు. కవిత అంశాన్ని కాంగ్రెస్ తమ పార్టీలో నెలకొని ఉన్న అంతర్గత సమస్యలనుండి ప్రజల దృష్టిని మరల్చేందుకు భూతద్దంలో పెట్టి బిజెపితో కలిసి చేస్తున్న విషప్ర చారమని విశ్లేషకులు భావిస్తున్నారు.




### కవిత కొత్త పార్టీ పెట్టే సాహసం చేస్తుందా?

### షర్మిల ల బోల్తా పడుబోనున్నాదా??

తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం మేలుకొని ఉన్న రాజకీయ పరిస్థితులలో ఒక పార్టీ నాయకులు కొత్త పార్టీ పెట్టి ప్రజల మద్దతు పొందడం సవాళ్లతో కోరుకున్నది. ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ, బిఆర్ ఎస్ పార్టీ, బిజెపి పార్టీల ఆధిపత్యం కొనసాగుతుంది. బిజెపికి స్లీపర్ సెల్ పార్టీ అయినా ఏమేం పార్టీ కొన్ని ప్రాంతాలకే పరిమితమైన పార్టీగా ఉండిపోతుంది. ఈ తరుణంలో కల్వకుంట్ల కవిత తండ్రి కెసిఆర్‌ను, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు హరీష్ రావు, కేటీఆర్ లను విభేదించి షర్మిల తరహాలో కొత్త పార్టీ స్థాపించాలనుకుంటే ఆమె భవిష్యత్తులో షర్మిల ఎదుర్కొన్న సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇప్పటికే ఆమె లిక్కర్ స్కాం కేసుతో పాటు కుటుంబ కలహాల రాజకీయాలు ఆమెకు సవాళ్లుగా మారవచ్చు. ఇప్పటికే బలమైన రాజకీయ శక్తిగా ఉన్న బిఆర్ఎస్ పార్టీని విడిచి వెళ్లడం అంటే ఆమెకు ఇప్పటికే తెలంగాణ లో కెసిఆర్ కూతురుగా బలమైన గుర్తింపు కలిగి ఉన్నారు. ఈ నేపథ్యంలో కొత్త పార్టీ పెట్టి రాణించాల్ అనుకోవటం ఆమె రాజకీయ భవిష్యత్తును ప్రమాదంలో వేసుకున్నట్లుగా భావించాల్సి స్తుందనీ సైకాలజిస్టు

మిగతా 8లో..

## పోలీసు సేవా పతకాలు ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం




హైదరాబాద్ : నేడు తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం పోలీసు సేవా పతకాలను ప్రకటించింది. రాష్ట్రంలోని పోలీసు శాఖలో విశిష్ట సేవలందించిన అధికారులను గుర్తించి ప్రభుత్వం గౌరవించింది. ఈ మేరకు శనివారం ఉత్తర్వులు విడుదలయ్యాయి. ఈ ఏడాది మొత్తం 25 మంది పోలీసు సిబ్బందికి పతకాలు లభించాయి. వీరిలో 9 మంది శౌర్య పతకం ను పొందగా, 16 మంది మహోన్నత సేవా పతకానికి అర్హులయ్యారు. శౌర్య పతకాన్ని అందుకున్నవారు తమ విధుల్లో అపూర్వ ధైర్యాన్ని ప్రదర్శించి ప్రజల రక్షణ కోసం ప్రాణాలను సైతం పణంగా పెట్టినవారుగా గుర్తింపు పొందారు. మహోన్నత సేవా పతకాన్ని అందుకున్న అధికారులు సుదీర్ఘ కాలంగా నిజాయితీ, నిబద్ధతతో సేవలందించారని పోలీసు శాఖ పేర్కొంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ప్రతి ఏడాది అవతరణ దినోత్సవం సందర్భంగా పోలీసు అధికారులకు ఈ సేవా పతకాలు ప్రదానం చేయడం పరంపరగా వస్తోంది.

## ఏడుగురు పోలీసులకు ఉత్తమ సేవ, సేవ పథకాలు

6లో..

## జర్నలిజం అంటే ప్రశ్నించే గొంతుక కాదా!

2లో..

## ఒకేసారి మూడు నెలల రేషన్ షురూ

**సన్నబియ్యం జోరు**

**ప్రస్తుతం నెలకు 1.9 లక్షల టన్నుల డిమాండ్**

**మూడు నెలలకు ఆరు లక్షల టన్నులు**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డుదారులకు మూడు నెలల రేషన్ సరుకులు ముందస్తుగానే అందనున్నాయి. జూన్, జూలై, ఆగస్టు నెలల కోటా బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేస్తు న్నారు. ఆదివారం నాడు రేషన్ షాపుల ద్వారా మూడు నెలల సన్నబియ్యం కోటాను పొందగలిగారు.



కేంద్ర ప్రభుత్వం సూచనల మేరకు జూన్ 1 నుంచి 30వ తేదీలోపు మూడు నెలల రేషన్ సరుకులు ఒకేసారి పంపిణీ చేసేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఉత్తరాదిలో అధికంగా గోధుమ దిగుబడి ఉన్నందున అక్కడి గొడాన్స్ అన్నీ పూర్తిస్థాయిలో నిండిపోయి ఉన్నాయి. వాటిని ఖాళీ చేయడానికి సమయం పట్టే అవకాశం ఉన్నందున ఒకేసారి మూడునెలల సన్నబియ్యం సరఫరా చేయాలని కేంద్ర నిర్ణయం తీసుకుంది.

మిగతా 8లో..

## పాలసీ వెల్లడికి తక్షణ పార్లమెంట్

**కేంద్రానికి కాంగ్రెస్ డిమాండ్ తీవ్రతరం**

న్యూఢిల్లీ : పార్లమెంట్ ప్రత్యేక సమావేశం నిర్వహించాల్సిన అవసరం ఇప్పుడు ఎంతైనా ఉందని కాంగ్రెస్ పార్టీ పేర్కొంది. ఇటీవల చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సిడిఎస్) అనిల్ చౌహాన్ మన సైనిక చర్యలపై కొన్ని విషయాలను ప్రస్తావించారు. మనం యుద్ధ విమానాలను పోగొట్టుకోవల్సి వచ్చిందని అంగీకరించారు. ఈ దశలో ఇక జాప్యం లేకుండా కేంద్ర ప్రభుత్వం వెంటనే పార్లమెంట్ సెషన్ కు పిలుపు ఇవ్వాల్సి ఉంది. దేశ సైనిక, విదేశాంగ పాలసీ వ్యూహాలపై పార్లమెంట్ ద్వారా జాతికి సరైన వివరణ ఇచ్చుకోవల్సిన బాధ్యత మోడీ ప్రభుత్వంపై ఉందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ ఆదివారం డిమాండ్ చేశారు. ఆపరేషన్ సిందూర్ వాస్తవాలు జాతికి తెలియాల్సి ఉంది. భిన్న కథనాలతో ప్రజలలో గందరగోళానికి దారితీస్తుందని ఆయన తెలిపారు. ఇప్పుడు మన దేశ రక్షణ సన్నద్ధత, మన వ్యూహాలు ఏ విధంగా ఉన్నాయనేది ప్రజలకు తెలియాల్సి ఉంది. ఇందుకు పార్లమెంట్ సెషన్ అత్యవసరం అని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రధాని మోడీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రతిపక్షాలను ఈ కీలక విషయాలలో పరిగణనలోకి తీసుకుని వ్యవహరించడం మేలని హితవు పలికారు. జనరల్ అనిల్ చౌహాన్ సింగపూర్‌లో ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్న విషయాలు రక్షణ విషయంలో మన వైఫల్యాలను చాటుతున్నాయని రమేష్ ఆందోళన వ్యక్తం చేశారు. దేశ భద్రత విషయాలలో దాపరికాలతో ఇకపై పరిస్థితి మరింత దిగజారుతుందని , ఈ విషయం కేంద్రం గుర్తించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు.

టైమ్స్ ఆఫ్ వార్త
since 2007
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
02-05-2025
2

## మల్లు నందిని విక్రమార్కుని మర్యాద పూర్వకంగా కలిసిన ఎస్.కే బడే.

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క ని ఆదివారం ప్రజాభవన్లో బోనకల్ మండలం మైనార్టీ ఉపాధ్యక్షులు ఎస్.కె బడే మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలోని పలు రాజకీయ అంశాలపై చర్చించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ముస్లిం సోదరుల సమస్యలను వాటిని పరిష్కారం చేయాలని నందిని విక్రమార్క తెలిపారు.

## రెండు టిప్పర్ల పట్టివేత..కేసులు నమోదు..

### ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వారెవరైనా ఉపేక్షించేది లేదు..




టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండలం హంగర్గ మంజీరా పరివాహక ప్రాంతం నుండి శనివారం రాత్రి 11గంటల సమయంలో ఇసుక అక్రమ రవాణా చేస్తూ బోధన్ వైపుకు వస్తున్న రెండు టిప్పర్లను పట్టుకొని బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ కి తరలించినట్లు ఎస్సై మచ్చేందర్ రెడ్డి తెలిపారు.ఇసుక అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన టిప్పర్ల పై కేసులు నమోదు చేస్తామని తెలిపారు.ఇసుక అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.ఇసుక అక్రమ రవాణా చేస్తున్నట్టు తెలిస్తే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్




బోధన్ పట్టణ కేంద్రంలో శ్రీనివాస హైస్కూల్ లో 2006-07 పదోతరగతి చదివిన పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం పట్టణంలోని శ్రీనివాస హైస్కూల్ ఆవరణలో నిర్వహించారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమకు విద్యను బోధించిన నాటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. తాము పాటలు బోధించిన విద్యార్థులు నేడు ఉన్నత స్థాయిలో ఉండడం తమకు గర్వకారణంగా ఉందన్నారు. అనంతరం వారి జ్ఞాపకాలను విద్యార్థులతో ఉపాధ్యాయులు పంచుకున్నారు. విద్యార్థిని, విద్యార్థులు వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటనలను గర్తు చేసుకొని సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు రామకృష్ణ, శ్రీనివాస్, శివరాజ్, హనుమాండ్లు, అనిత, పూర్వ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవం...

### పాల్గొన్న నగర మేయర్ విజయలక్ష్మి, ఇంచార్జి బండి రమేష్,జీవిఆర్




టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం నల్లగండ్ల గ్రామ పరిధిలోని శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవం నియోజకవర్గ ఇంచార్జి జగదీష్ గౌడ్, ఆధ్వర్యంలో ఆదివారం కన్నుల పండుగలా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హైదరాబాద్ నగర మేయర్ విజయలక్ష్మి, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ హాజరయ్యారు స్వామివారి కల్యాణ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం స్వామి వారి ఊరేగింపు భక్తుల కోలాహలం మధ్య ఘనంగా నిర్వహించారు. భక్తులకు అన్నసంతర్పణ చేశారు.

# జర్నలిజం అంటే ప్రశ్నించే గొంతుక కాదా!

టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి






సమాజంలో జరుగుతున్న దురాచారాలను అరికట్టే విధంగా ప్రభుత్వం తీసుకొస్తున్న చట్టాలను ప్రజలకు చేరువ చేసేదే జర్నలిజం, కానీ ప్రస్తుత పరిస్థితుల్లో జర్నలిజం అనేది ఒక నిత్య వృత్తిలా మారింది. జర్నలిజం అంటే ప్రశ్నించడం అనే ధోరణి మాయమై ప్రతినిధులు ఏది చెబితే అది రాసే విధంగా మారిపోయింది. ప్రతినిధి చెప్పిన విషయం నిజమా అబద్ధమా అని తెలుసుకోకుండా వార్త రాస్తూ చిక్కుల్లో పడుతున్న జర్నలిస్టులు, వాస్తవానికి జర్నలిస్ట్ అనేవాడు వార్తను వెలికి తీసి మాత్రమే రాయాలనుకుంటాడు కానీ వార్తను వెలికి తీయకుండా కళ్ళకు కనిపించింది నోటితో చెప్పింది విని వార్తలు రాస్తున్నారు. జర్నలిజం అనేది ప్రభుత్వానికి ప్రజలకు మధ్య ఒక వారధి కానీ అది సమాచారం అందించే సాధనంగా మారుతుందేమో అని అనుమానంగా ఉంది, ప్రజల భయాలను పోగొట్టి వారిని చైతన్య వంతం చేసే సాధనం ఈ జర్నలిజం, కానీ ప్రస్తుత జర్నలిస్టులు వార్త రాయాలంటే భయపడే మాదిరిగా ప్రస్తుత సమాజం మారింది. ఏదైనా వార్తను వెలికి తీసి రాద్దామంటే ఎవరు ఏ విధంగా భయపెడతారో అన్న ఆలోచనతో ఆ వార్తను రాయకుండా వదిలేసే పరిస్థితి ఏర్పడింది. ఎంతో కష్టపడి రాసిన వార్తను ప్రచురించే సమయంలో ఎవరు ఏ విధంగా దాడి చేస్తారో అన్న భయంతో సమాజానికి అవసరమైన వార్తలను వదిలేసి కేవలం రాజకీయ నాయకుల ఫోటోలను సన్మానాలను రాసే సాధనంగా మారిపోయింది . గ్రామాలు పట్టణాల్లో ఉన్న లోపాలను వార్తలుగా రాయాలంటే ఏ రాజకీయ నాయకుడు భయపెడతాడు అన్న భయంతో అసలు జర్నలిస్ట్ అనే వాడు వార్తనే రాయడం లేదు. జర్నలిస్ట్ అనేవాణ్ణి ప్రభుత్వంలో కొందరు చులకనగా చూసే ధోరణి ఈ కాలంలో కొత్త ట్రెండ్లా మారింది. కాలానికి అనుగుణంగా జర్నలిస్ట్ అనేవాడు అతనికున్న హక్కులు ఏమిటో తెలుసుకొని, ఆ హక్కులను వినియోగించుకొని వార్తను రాస్తే సమాజంలో జర్నలిస్టుకు తగిన గౌరవం దక్కుతుంది అతనికున్న హక్కులు తెలియకుండా నాయకులు జర్నలిస్టులను భయపెట్టడం కూడా మంచి ధోరణి కాదు. చిన్న సమస్యను కూడా వెలికి తీసి వార్త రాస్తే దానిని పెద్దదిగా చేసి రిపోర్టర్లను భయపెడుతున్న సంఘటనలు ఎన్నో చూస్తున్నాము. కొందరు జర్నలిస్టులు తప్పుదారిలో నడవడం చూసి అందరూ జర్నలిస్టులని అదేవిధంగా చూడడం మంచిదని కాదు సమాజంలో ఒక జర్నలిస్ట్ అనేవాడు ఎంత హుందాగా ఉంటాడో సమాజంలో జరుగుతున్న దురాచారాలను ఆపడంలో మంచి ధోరణి అలవాటవుతుంది. జర్నలిస్టులు కూడా ఒకే విషయంపై వార్తలు రాయకుండా పలు సంఘటనలు వివిధ రకాలైన కార్యక్రమాల గురించి కొత్త కొత్త విధాలుగా వార్తలు రాస్తే వార్తలు చదవాలని ఆసక్తి ప్రజలలో మేల్కొంటుంది. వారికి సమాజంలో ఆదరణ కూడా దక్కుతుంది. ముఖ్యంగా ఇన్వెస్టిగేటివ్ జర్నలిజం అనేది జర్నలిజంలో ఒక మంచి సాధనం దాని ద్వారా వార్తలను ప్రచురించే ముందు వార్తను ఇన్వెస్టేషన్ చేసి సరియైనదా కానిదా తప్పు అని రాస్తూ ఒకవైపే న్యాయం చూపించకుండా అన్ని వైపులా న్యాయంగా ఉండేలా వార్తను రాస్తే ప్రజలలో కూడా వార్తలు చదవాలనే కోరిక మెదడుతుంది. ఇన్వెస్టిగేషన్ చేసిన వార్తలు ప్రచురించడం ద్వారా కొత్త సంఘటనలు ప్రజలలో ఏమిటనే ఆతృత ఏర్పడి పాత్రికేయులకు ఇవ్వవలసిన మర్యాదలు వాళ్ళు ఇచ్చి పాత్రికేయులను ఆదరిస్తారని నమ్మకం.

# వచ్చిరాని వైద్యంతో అప్పుడే పుట్టిన శిశువు, బాలింత మృతి..

### ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే కృష్ణా రావు..

### బాలనగర్ పి.హెచ్.సి సెంటర్ పై ప్రాథమిక విచారణ జరపాలి..

### ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్లే ఘటన..

### మృతి చెందిన బాధిత కుటుంబానికి 25 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి..

### ఎమ్మెల్యే కృష్ణారావు డిమాండ్..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి





బాలానగర్ ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో డాక్టర్ల నిర్లక్ష్యం వల్ల ఒక నిండు ప్రాణం తో పాటుగా పసికందు చనిపోయిందంటూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. అరుణ అనే గర్భవతి బాల నగర్ లోని పీ.హెచ్.సి సెంటర్ కి డెలివరీ కోసం వచ్చారు. ఆ సమయానికి వైద్యురాలు అందుబాటులో లేకపోవటంతో నర్సులు, ఏఎన్ఎం సిబ్బంది ప్రసవానికి వచ్చిన అరుణకి డెలివరీ చేశారు. అనంతరం ప్రసవించిన శిశువు స్పందించడం లేదని నీలోఫర్ ఆసుపత్రికి పంపిస్తే అప్పటికే శిశువు మృతి చెందినట్లుగా నీలోఫర్ వైద్యులు తెలిపారు తల్లి అరుణ పరిస్థితి కూడా విషమంగా ఉండడంతో గాంధీ హాస్పిటల్ కు వెళ్లాలని సూచనలు గాంధీ హాస్పిటల్ వెళ్లే మార్గమధ్యంలోనే అరుణ (22 ) కూడా మృతి చెందిందని వైద్యులు నిర్ధారించారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ బాలానగర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నూతన భవనాన్ని నిర్మించడానికి స్థలాన్ని చూపెట్టిన కలెక్టర్ మాత్రం పట్టించుకోవడంలేదని దానితో పాటుగా వైద్యుల కొరత ఉందని పలుమార్లు ఫిర్యాదు చేసిన కలెక్టర్ నిర్లక్ష్య వైఖరి వహించడం వల్లే డాక్టర్లు లేకపోవడం వల్ల బాలనగర్ పి.హెచ్.సిలో అప్పుడే జన్మనిచ్చిన తల్లి, శిశువు మృతి చెందారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మృతి చెందిన తల్లి శిశువుని హుటాహుటిన పోస్టుమార్టం తరలించారని ఎవ్వరికి తెలవకుండా గుట్టుచప్పుడుగా వారి స్వగ్రామానికి మృత దేహాన్ని తరలించారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. డెలివరీ కోసం వచ్చిన ఒక నిండు ప్రాణాన్ని తల్లి బిడ్డలను పొట్టను పెట్టుకున్న బాలనగర్ పి.హెచ్.సి సెంటర్ పై ప్రాథమిక విచారణ జరిపాలని తల్లి బిడ్డ చావుకు కారణం అయినటువంటి వైద్య సిబ్బంది, హాస్పిటల్లో వైద్యులు కొరత ఉందని చెప్పినా పట్టించుకోని కలెక్టర్ కూడా బాధ్యత వహించాలన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్లే సంఘటన జరిగింది. మృతి చెందిన బాధిత కుటుంబానికి 25 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని లేకపోతే ఆసుపత్రి ఎదుట ధర్నా చేస్తామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు డిమాండ్ చేశారు. అధికారులు సరైన దృష్టి పెట్టకపోవడం వల్ల చాలా సమస్యలు ప్రజల్లో తలెత్తుతున్నాయని ఇప్పటికైనా పి.హెచ్.సి సెంటర్ల పైన కలెక్టర్ దృష్టి సారించి సమస్యలను తెలుసుకోవాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు



## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ జిల్లా నాయకులు కైసర్

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత

మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్ మునుగోడు నియోజకవర్గం లోనీ స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ నీ మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది.అనంతరం కైసర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలి అని మనస్ఫూర్తిగా కోరుకుంటూ రాష్ట్రంలో త్వరలో ఏర్పడే మంత్రివర్గ విస్తరణలో భాగంగా రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు.రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి ఇస్తే మునుగోడు నియోజకవర్గం మరింత అభివృద్ధి చేకూరుతుంది అని ఆయన అన్నారు. ఏది ఏమైనా తెలంగాణ రాష్ట్రంలో త్వరలో ఏర్పడే మంత్రివర్గ విస్తరణలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి రావడం ఖాయం అని ఆయన తెలిపారు.

## రాజగోపాల్ రెడ్డి జన్మదిన సందర్భంగా సన్మానించిన కాంగ్రెస్ నాయకులు





మునుగోడు అలుపెరుగని పోరాట యోధుడు పేదల పెన్నిధి మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా సర్వేల్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు చిలకరాజు రాజు, వెనుముల శంకర్ రెడ్డి నేతృత్వంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డిని మునుగోడు క్యాంప్ కార్యాలయంలో ఘనంగా పూలతో శాలువలతో సన్మానించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మంత్రివర్గంలో స్థానాన్ని కల్పించి మునుగోడు నియోజకవర్గ ప్రజల కలలను అభివృద్ధిని పరిచే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకొని రాజ్ గోపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గం లోని సొంత నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేసినప్పటికీ వాటిని గుర్తించి తక్షణమే మంత్రివర్గంలో స్థానం కల్పించి న్యాయం చేస్తారని ఆశిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు సుక్క స్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోల్లమల్ల సత్యనారాయణ, గుండె రాజేష్, సుర్వి గోపీనాథ్, ఎస్.కె ఎజాస్ , యల్లంకి సాయి,బోయ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బాత్క శేఖర్ యాదవ్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు

అల్పరుగని పోరాట యోధుడు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మునుగోడు శాసన సభ్యులు జన్మదిన సందర్భంగా కేకు మరియు పండ్లు ను పంపిణీ చేశారు. కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బాత్క శేఖర్ యాదవ్ అనంతరం మాట్లాడుతూ పదవుల కోసం కాదు ప్రజల కోసమే అనుకొని తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పదవి త్యాగం చేసి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అనేక ఉద్యమాలు చేసి ప్రజలను చైతన్య పరుస్తూ పార్లమెంట్లో ప్రత్యేక రాష్ట్ర బిల్లు ప్రవేశపెట్టే అంతవరకు ఉద్యమం కొనసాగించిన చరిత్ర కేవలం రాజ్ గోపాల్ రెడ్డి గారికి దక్కింది. మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి పరిచేందుకు అహర్నిశలు పనిచేస్తున్న మొట్టమొదటి వ్యక్తి రాజ్ గోపాల్ రెడ్డి వారి అమ్మ యొక్క ట్రస్ట్ పేరు మీద అనేకమంది పేదలకు సహాయం చేసిన వ్యక్తి. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సుర్వి చంద్రయ్య, మాజీ వార్డ్ మెంబర్ గుండు రాజు,ఐ ఎన్ టి యు సి మండల ఉపాధ్యక్షులు గుండు రాజు,సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి,సిపిఐ నాయకులు సుర్వి, నరసింహ గ్రామ పెద్దలు జంగయ్య,రాజు,శంకరయ్య జంగయ్య,సత్తయ్య వెంకటయ్య,జంగయ్య గాలయ్య,ఉపేందర్,నరసింహ అభిరామ్,ఉపేందర్,ఇస్తారి సోమయ్య,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
02-05-2025



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్



ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును బీజేపీ నాయకులు బాధితులకు పంపిణీ చేశారు.ఆర్మూర్ నియోజక వర్గం ఎమ్మెల్లె పైడి రాకేష్ రెడ్డి, అదేనుసారం, మాక్లూర్ మండల బీజేపీ నాయకులు ముఖ్యమంత్రి సహాయనిదినుండి విడుదలైన చెక్కులు, మాక్లూర్ మండల మామడిపల్లి, శివారు గుత్ప ఎక్స్ రోడ్డువద్ద గల ఒడ్డరి కాలనికి చెందిన ఏత్తరీ నర్సయ్య 49, 500 రూ, లు. చెక్కును అందించారు..వీరు అనారోగ్యం చేత ఆస్పిటల్లో యుండి చికిత్స తీసుకున్నారు.బాధితులు ఆర్థిక సహాయం కోసం అర్తించగ ,ఎమ్మెల్లె రాకేష్ రెడ్డి చొరువతో లభించాయని నాయకులు తెలిపారు. బాధితులు ఈ సంధర్మంగా ఎమ్మెల్లె పైడి రాకేష్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు,పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల శ్రేయస్సు పట్ల పట్టింపులేని మోడీ ప్రభుత్వం




టియుసిఐ జిల్లా మహాసభలో వక్తలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా ప్రథమ మహాసభ జిల్లా కేంద్రంలోని కోటగల్లి, ఎన్.ఆర్ భవన్ లో జరిగింది. ముందుగా టీయూసీఐ జెండాను జిల్లా ఉపాధ్యక్షులు ఎం. వెంకన్న ఆవిష్కరించారు. కార్మికుద్యమంలో అమరులైన వీరులను స్మరిస్తూ టీయూసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్ సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. టీయూసీఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం. వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ జిల్లా మహా సభకు ముఖ్యవక్తలుగా వచ్చిన టీయూసీఐ రాష్ట్ర అధ్యక్షులు వన మాల కృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. సూర్యం మాట్లాడుతూ 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వ పాలనలో కార్మికుల జీవన ప్రమాణాలు దారుణంగా పడిపోయాయన్నారు. దేశ చరిత్రలో గత ప్రభుత్వాల కంటే ఎక్కువగా కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబించింది మోడీ ప్రభుత్వమేనని ఆరోపించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్, ఉప్పు, పప్పులు మంచినూనె వంటి నిత్యావసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద, మధ్యతరగతి ప్రజల వినియోగ వస్తువులపై, రోగుల మందుగోలీలపై, చివరికి చదువుకునే పిల్లలు వాడే పెన్సిల్, చాక్ పీస్ లాంటి వస్తువులపై కూడా టాక్స్ లు వేస్తున్నదన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పి స్తామన్న మోడీ ప్రభుత్వం, ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోగా, ఉన్న ఉద్యోగాలను తొలగిస్తున్నదన్నారు. ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అమ్మేస్తూ వారికి ఊడిగం చేస్తున్నదన్నారు. కార్మికులకు ఉద్యోగ ఆరోగ్య భద్రతను దూరం చేసిందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను హరించి వేస్తున్నదన్నారు. దశాబ్దాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చి అమలు చేయాలని చూస్తున్నదని ఆరోపిం చారు. ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసి, 12 గంటల పని విధానాన్ని తీసుకొచ్చే కుట్రలు చేస్తున్నదన్నారు. మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో యదేచ్ఛగా అమలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గత కేసీఆర్ ప్రభుత్వం ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం అటు ఇటుగా కేంద్ర ప్రభుత్వ వైఖరినే అవలం బిస్తున్నాయని ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాల్సిన బాధ్యత కార్మికవర్గం పైనే ఉన్నదని పిలుపునిచ్చారు. జిల్లాలోని వివిధ రంగాల కార్మికుల శ్రేయస్సు కోసం మరింత బలమైన ఉద్యమాలు నిర్మించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. టి యు సి ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. నరేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు ఎం. వెంకన్న, డి. రాజేశ్వర్, సహాయ కార్యదర్శి బి. మల్లేష్ మాట్లాడారు. అరుణోదయ కళాకారులు తమ పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో టీయూసీఐ జిల్లా నాయకులు విటల్, కిరణ్, రాజేశ్వర్, రెహనా, ఏఐపీకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు సీ. హెచ్. సాయన్న, అరుణోదయ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే. గంగాధర్, పీడీఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే. గణేష్, పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు కే. సాయి బాబా, పి ఓ డబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షులు నాగమణి, నాయకులు లింగం, రవి, చరణ్, రమేష్, గంగాధర్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు చందిప్ప శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో మానస పూజ

టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి:



శంకర్‌పల్లి మండల చందిప్ప గ్రామ శివారులో గల 11 వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో సోమవారం మధ్యాహ్నం గం.12 లకు మానస పూజ కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భజన మండలి సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసి, స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

## ఘనంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

తుంగతుర్తి మండల నాయకులు కటకం వెంకటేశ్వర్లు



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి మండల కేంద్రంలో భువనగిరి మాజీ ఎంపీ, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం కాంగ్రెస్ నాయకులు కటకం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు కేక్ కట్ చేసి మిఠాయి పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రామాలయం చైర్మన్ ఎనగందుల సంజీవ, కాంగ్రెస్ నాయకులు కటకం సూరయ్య, బత్తుల జలంధర్, వీరబోయిన రాములు, అంబటి రాములు, మైనార్టీ సెల్ నాయకులు ఎండి.అబ్దుల్ షేక్ కరీం, మల్లెపాక సుమన్, మరికంటి అశోక్, బొంకూరి నాగయ్య, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## బస్వాపురం సీపీఐ గ్రామ శాఖ మహాసభ.

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని




బస్వాపురం గ్రామ శాఖ మహాసభలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి. సమావేశంలో పాల్గొన్న నాయకులు రైతు సంఘము జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవింద రావు,మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జున రావు, సహాయ కార్యదర్శి దూసరి గోపాల రావు,జిల్లా సమితి సభ్యులు రాసాల మోహనరావు, మండల నాయకులు మార్గం శ్రీను,గ్రామ కార్యదర్శి బద్దల నర్సింహారావు, బొద్దు కొండల రావు,యాలాద్రి, గోవింద రావు,తదితరులు పాల్గొన్నారు.

## పేదల పెన్నిధి డిప్యూటీ సీఎం

### కాంగ్రెస్ నాయకులు కొండపరెడ్డి రవీందర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

పేదల పెన్నిధి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అని కాంగ్రెస్ నాయకులు కొండపరెడ్డి రవీందర్ రెడ్డి కొనియాడారు. ఆదివారం మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన సింగారపు నవ్య కు 20000 రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్య కారణాలతో బాధపడే నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మల్లు భట్టి విక్రమార్క సిఫార్సు మేరకు అందుతున్న ఆర్థిక సహాయం ఎంతగానో లబ్ధిదారులకు లబ్ధి చేకూరుతున్నదన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభంజనం చూస్తారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆనం ప్రభాకర్ రెడ్డి, నాయకులు ఇనుకుళ్ళ నాగ సురారెడ్డి, చింతకాని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబు, యూత్ కాంగ్రెస్ నాయకులు సింగారపు నాగేంద్రబాబు, తాళ్లూరి నాగరాజు, లింగం రంగారావు తదితరులు పాల్గొన్నారు.



# ఒకే దేశం - ఒకే ఎన్నిక దేశాభివృద్ధికి మార్గదర్శకం




### ఏడాది పొడుగునా ఎన్నికలు జరిగితే పాలన వ్యవస్థ దెబ్బతింటుంది


### ఓబీసీలకు రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాల వైఖరి కపటమైనదని

### రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

ఒకే దేశం – ఒకే ఎన్నిక తో దేశాభివృద్ధికి మార్గదర్శకం అవుతుందని రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్ అన్నారు. ఆదివారం బీజేపీ జిల్లా కార్యలయంలో బీజేపీ జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., ప్రతి ఏడాది ఏదో ఒక రాష్ట్రంలో ఎన్నికలు జరిగితే పాలనా వ్యవస్థ దెబ్బ తింటుందన్నారు. అందుకే 'ఒకే దేశం – ఒకే ఎన్నిక' అనే ఆలోచన భారతదేశం కోసం అవసరం అని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇది దేశవ్యాప్తంగా ఒక సమైక్యతను, సమర్థతను తీసుకురావడమే కాకుండా ప్రజాధనాన్ని కూడా ఆదా చేస్తుందని వివరించారు. మోదీ ప్రభుత్వం పేదల సంక్షేమానికి అంకితభావంతో పని చేస్తోందని పేర్కొంటూ ముందుకు వెళుతుందన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా కోట్లాది మంది పేదలకు రూ. 5 లక్షల వరకూ ఆరోగ్య బీమా అందుతోందన్నారు. ఉజ్వల యోజన ద్వారా మహిళలకు ఉచితంగా వంటగ్యాస్ కనెక్షన్లు లభించాయని, పీఎం కిసాన్ ద్వారా రైతులకు సంవత్సరానికి రూ. 6,000 నేరుగా ఖాతాలో జమ అవుతోందని, 12 కోట్లకు పైగా టాయిలెట్ల నిర్మాణం ద్వారా స్వచ్ఛ భారత్ గమ్యం చేరుకుంటోందని, జనధన్ ఖాతాల ద్వారా బ్యాంకింగ్ సదుపాయం తుది పల్లె వరకు చేరిందని గణాంకాలతో వివరించారు. ఓబీసీలకు రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాల వైఖరి కపటమైనదని పేర్కొన్నారు. బీజేపీ మాత్రం సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఓబీసీ జాతీయ కమిషన్‌కు చట్టబద్ధ హోదా ఇచ్చిన ప్రభుత్వం బీజేపీదే అని గుర్తు చేశారు. మోదీ ఓబీసీలకు గౌరవం కలిగించేలా విధానాలు రూపొందిస్తున్నారని తెలిపారు. ఇటీవల బీఆర్ఎస్ నేత కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. ఆమెకు జవాబు తండ్రి కెసిఆర్ మాత్రమే చెప్పాలని, బీజేపీ కి అటువంటి ఆలోచన గాని చర్చలు గాని జరగలేదు అన్నారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి, జాతీయ పసుపు బోర్డు చేర్మెన్ పల్లె గంగరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనకర్ లక్ష్మి నారాయణ, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి, రూరల్ కన్వీనర్ పద్మ రెడ్డి, కార్పొరేటర్ మాస్టర్ శంకర్, సాయి వర్ధన్, నారాయణ, మండల అధ్యక్షులు తారక్ వేణుగోపాల్, బాలాపురం ఆనంద్ రావు, కోడూరు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గోవిందాపురం (ఏ)కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా ఉమ్మినేని బాబు



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలోని గోవిందపురం ఎల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నూతన అధ్యక్షుడిగా ఉమ్మినేని బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితోపాటు ఉప కార్యదర్శిగా ధరంపురి పుల్లయ్య, జనరల్ సెక్రెటరీగా ఏసు పోగు బాలకృష్ణ, కోశాధికారి కాకనబోయిన సుబ్బారావు, ఎస్.కె నాగుల్ మీరా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, ఎస్ఎస్సిఎల్ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, యువజన నాయకుడు ఉమ్మినేని రమేష్,కళ్యాణపు నాగేశ్వరరావు. బ్రహ్మం. లక్ష్మీనారాయణ. స్వామి దాసు. నాయకులు. కార్యకర్తలు. పాల్గొన్నారు.

## నేడు ఆర్ అండ్‌బి రోడ్డు, సెంటర్ లైటింగ్ నిర్మాణానికి శంకుస్థాపన

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మాత్యులు మల్లు భట్టి విక్రమార్క నేడు చింతకాని మండల కేంద్రంలో నుంచి చింతకాని టు నేరడ ఆర్ అండ్ బి రోడ్డుతో పాటు సెంటర్ లైటింగ్‌రూ.16 కోట్ల తో మంజూరైన నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



2013–2014 సంవత్సరపు 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కొదుమూరు పాఠశాలలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏడుపాయల దుర్గమ్మను దర్శించుకున్న ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



ఏడుపాయల వన దుర్గమ్మ మాతను ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు అమ్మవారిని వేడుకుంటూ తెలంగాణ రాష్ట్రంలోని రైతులందరికీ, ప్రజలని చల్లగా చూడాలని మనసారా వేడుకున్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన విందులో భాగస్వాములయ్యారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, తదితరులు, ఉన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# రాష్ట్ర స్థాయి లోను విజేతలుగా తిరిగి రావాలి

**నిజామాబాద్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు విద్యాసాగర్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ స్పోర్ట్స్



జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ ఎంపిక పోటీలలో ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లోనూ రెట్టింపు ప్రతిభను ప్రదర్శించి విజేతలుగా తిరిగి రావాలని నిజామాబాద్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు టి. విద్యాసాగర్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కల్లెడ జిల్లా పరిషత్ హై స్కూల్ లో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి మెన్ అండ్ ఉమెన్ హ్యాండ్ బాల్ జట్ల ఎంపికల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంచుకున్న ఈ క్రీడలో పట్టును సాధించి అంకిత భావంతో, పట్టుదలతో కృషిచేసి ఉన్నత స్థాయిలో రాణించే విధంగా లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఉమ్మడి జిల్లాలోని మారుమూల ప్రాంతాలకు చెందిన క్రీడాకారులను హ్యాండ్ బాల్ క్రీడాంశంలో ప్రోత్సహిస్తున్న జిల్లా సంఘం బాధ్యుల కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించి ఉన్నత స్థాయిలో స్థిరపడాలని ఆయన ఆకాంక్షించారు. నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గంగ మోహన్ చక్రవర్తి, పింజ సురేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎంపికలకు ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. వీరిని జట్లుగా విభజించి పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా జట్లకు ఎంపిక చేశారు. ఎంపికైన జిల్లా జట్లు ఈనెల 4 నుంచి 6 వరకు నల్గొండ జిల్లాలో నిర్వహించనున్న 47వ తెలంగాణ రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల జూనియర్ మెన్ అండ్ ఉమెన్ హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలలో ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ సందర్భంగా ఎంపికైన జిల్లా జట్టు సభ్యులను అతిథులు, జిల్లా సంఘం బాధ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాదు జిల్లా హ్యాండ్ బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి పింజ సురేందర్, నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ కోశాధికారి గట్టడి రాజేష్, జిల్లా హాకీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సదమస్తుల రమణ, వ్యాయామ ఉపాధ్యాయులు మాధురి, సంజీవ్, సీనియర్ హ్యాండ్ బాల్ క్రీడాకారులు రాహుల్, సాయి, విష్ణు, సాయి శ్రావణిత్ పాల్గొన్నారు.

## భారత సైన్యానికి సంఘీభావంగా తిరంగా ర్యాలీ...




టైమ్స్ ఆఫ్ వార్త – బోధన్

ఆపరేషన్ సింధూర్ విజయవంతం అయిన సందర్భంగా బోధన్ పట్టణంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు.ఆదివారం మనం సైతం దేశం కోసం సిటిజెన్స్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని మారుతి మందిరం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు జాతీయ పతాకాలతో జై భారత్, వందేమాతరం నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దేశం కోసం జవాన్ లు చేసిన పోరాటాలను కొనియాడారు. అనంతరం పహల్గావ్ ఉగ్ర దాడిలో అమరులైన వారికి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో నాయకులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, మోహన్ రెడ్డి,నాయకులు,కార్యకర్తలు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పెయింటింగ్ డిప్యూటీ సీఎం భట్టికు అందజేత

**చిత్రపటాన్ని బహూకరించిన ఎస్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సైదులు**

టైమ్స్ ఆఫ్ వార్త – ఖమ్మం



తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ విద్యా రంగంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతాయని ఎస్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ సైదులు అన్నారు. ఆదివారం హైదరాబాద్ ప్రజాభవన్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ని ఎస్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ సైదులు ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు కలిసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పెయింటింగ్ ఆర్ట్ చిత్రపటాన్ని బహుకరించి కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రవర్ణ సామాజిక వర్గంలోని పేదల కోసం ఒకే గొడుగు కింద ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు సమానత్వం అనే భావన కలిగించే విధంగా ఉన్నాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, యావత్తు మంత్రిమండలి తీసుకున్న ఈ నిర్ణయం తెలంగాణను దేశానికే ఆదర్శంగా మారుస్తుందన్నారు. రాష్ట్రంలో 21,000 కోట్ల రూపాయల వ్యయంతో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయడం అనేది సాహసోపేతమైన నిర్ణయం అన్నారు. అత్యుత్తమ మేధో వికాసం ద్వారా సమాజానికి అసాధారణమైన మానవ వనరులను సృష్టించడానికి ఈ రెసిడెన్షియల్ పాఠశాలలు దోహదం పడతాయన్నారు. రాష్ట్రంలోని లక్షలాది మంది విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించడానికి, ప్రపంచవ్యాప్తంగా పోటీ పడటానికి వారికి అసాధారణ జ్ఞానంతో శిక్షణ ఇవ్వడానికి ఈ పాఠశాలలను తెలంగాణ ప్రభుత్వం ఒక బ్రాండ్‌గా స్థాపించడం అభినందనీయమని పేర్కొన్నారు. నిర్దేశించుకున్న గడువు లక్ష్యం నాటికి ఈ రెసిడెన్షియల్ పాఠశాలలను అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

## భారత యుద్ధ విమానాలకు నష్టం వాస్తవమే

**బ్లూమ్‌బర్గ్ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో సీడీఎస్ జనరల్ చౌహాన్ కీలక**

న్యూఢిల్లీ: ఆపరేషన్ సిందూర్ తరువాత భారత్, పాక్ మధ్య జరిగిన సైనిక ఘర్షణల్లో యుద్ధ విమానాలకు నష్టం జరగడం వాస్తవమేనని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్ పేర్కొన్నారు. అయితే ఎన్ని యుద్ధ విమానాలకు నష్టం వాటిల్లింది, ఎంత మేరకు నష్టం జరిగింది అనేది ఆయన చెప్పలేదు. కానీ భారత్‌కు చెందిన ఆరు ఫైటర్ జెట్లను కూల్చివేసినట్టు పాక్ చేస్తున్న వాదనను మాత్రం ఆయన తోసిపుచ్చారు. అది 'పూర్తిగా అవాస్తవం' అని స్పష్టం చేశారు. భారత్ కోల్పోయిన యుద్ధ విమానాలపై సీడీఎస్ స్పందించడం ఇదే తొలిసారి కావావడం గమనార్హం.బ్లూమ్‌బర్గ్ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో సీడీఎస్ మాట్లాడుతూ.. 'విమానాలను కోల్పోవడం కంటే దానికి గల కారణాలు కనుగొనడం ముఖ్యం. అప్పుడే భారత సైన్యం తన వ్యూహాలను మరింత మెరుగుపరుచుకొని, తిరిగి దాడి చేయగలగుతుంది' అని జనరల్ చౌహాన్ పేర్కొన్నారు.ఈ నెల ఆరంభంలో పాకిస్తాన్‌తో జరిగిన నాలుగు రోజుల సైనిక ఘర్షణల్లో భారత్ తన యుద్ధ విమానాలను కోల్పోయిందా అని చౌహాన్‌ను అడగగా, ఆయన ఈ విధంగా తనదైన రీతిలో సమాధానం ఇచ్చారు."కీలక విషయం ఏమిటంటే, మేము చేసిన వ్యూహాత్మక తప్పిదాలను వెంటనే అర్థం చేసుకున్నాం. వాటిని సరిదిద్దుకున్నాం. రెండు రోజుల తర్వాత మేము మళ్లీ దాడులు చేశాం. పాక్‌లోని సుదీర్ఘ లక్ష్యాలపై మా ఫైటర్ జెట్లతో దాడి చేయగలిగాం" అనిసీడీఎస్ జనరల్ చౌహాన్ అన్నారు.

అణ్వాయుధాలు వాడాల్సిన అవసరం లేదు

అణు యుద్ధాన్ని ఆపానన్న డోనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలపై స్పందించడానికి జనరల్ చౌహాన్ నిరాకరించారు. అయితే నాలుగు రోజుల భారత్–పాక్ ఘర్షణ అణుయుద్ధానికి ఏమాత్రం చేరువకాలేదని స్పష్టం చేశారు. అణ్వాయుధాలను వాడాల్సిన అవసరం లేకుండా సమస్యల పరిష్కారానికి ఎన్నో మార్గాలు ఉన్నాయని ఆయన అన్నారు. భారత్ దాడులను అడ్డుకోవడంలో చైనా రక్షణ వ్యవస్థలు ప్రభావవంతంగా పనిచేశాయన్న పాక్ వాదనను ఆయన తోసిపుచ్చారు. చైనాకు సంబంధించిన రక్షణ వ్యవస్థలు సరిగ్గా పని చేయలేదని త్రిదళాధిపతి స్పష్టం చేశారు. భారీగా రక్షణ వ్యవస్థలు మోహరించిన పాక్ వాయుసేన స్థావరాలపైనే, మీటర్ కూడా తేడా లేకుండా అత్యంత కచ్చితమైన దాడులు చేశామని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం సీడీఎస్




జనరల్ చౌహాన్ షాంగ్రి-లా డైలాగ్‌లో పాల్గొనడం కోసం సింగపూర్‌లో ఉన్నారు.

## సంఘంలో సండే ఆన్ సైకిల్ మహోత్సవ వేడుక

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:




బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలంలోని సంగం గ్రామంలో మేరా యువ భారత్, సేవ సంఘ్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఈ నెల 3న అంతర్జాతీయ సైకిల్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సండే ఆన్ సైకిల్‌లి కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీల్ రాథోడ్ మాట్లాడుతూ నేటితరం యువత మోటార్ సైకిల్ ,కార్లు వినియోగం వైపు మొగ్గు చూపుతున్న కాలం ఇది ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలంటే ప్రతి ఒక్కరూ కచ్చితంగా సైకిల్ వినియోగాన్ని ఎంచుకొని పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం అయ్యి ఫీట్ ఇండియా ను తయారు చేయడానికి మా వంతుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా.. ప్రజా సమస్యలపై ఉద్యమాలే లక్ష్యం

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ




మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా.. ప్రజా సమస్యలపై ఉద్యమాలే లక్ష్యంగా సిపిఎం పార్టీ కార్యాచరణ ఉంటుందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు అన్నారు. గత రెండు రోజులుగా జిల్లా కేంద్రంలో పార్టీ ముఖ్య కార్యకర్తలకు నిర్వహిస్తున్న రాజకీయ శిక్షణ తరగతుల్లో భాగంగా ఆదివారం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు స్కైలాబ్ బాబు, జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు కులము మతము పార్టీ అవగాహన పైన, పార్టీ నిర్మాణం, కర్తవ్యాలు అనే అంశాల పై వివరించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో ప్రజల్లో విదేశాలను రెచ్చగొట్టడానికి కులం, మతం ప్రాతిపదికన ప్రజల్లో అనైక్యతను సృష్టిస్తున్నారని వీటికి వ్యతిరేకంగా ప్రజా సమస్యలపై దృష్టి కేంద్రీకరించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జిల్లా ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కొరకు ప్రధానంగా నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణతో పాటు పసుపు బోర్డు వల్ల రైతులకు ప్రయోజనం మెరుగుపరచటానికి, రైల్వే లైన్ డబల్ లైన్ నిజామాబాద్ నుంచి హైదరాబాద్ వరకు నిర్మాణం కొరకు రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ల పెంపుదల కొరకు ఇచ్చిన హామీని అమలు జరపాలని, మహిళలకు రూ.2500ల భృతి చెల్లింపు కొరకు గానీ, విత్తనాభివృద్ధి సంస్థ పరిశ్రమల నెలకొల్పుట గురించి కానీ, తెలంగాణ యూనివర్సిటీ నిధుల కేటాయింపు కొరకు, హాస్పిటల్లో వైద్యం మెరుగుదల కొరకు పోరాటాలను కొనసాగిస్తామని తెలిపారు. విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం కష్టజీవులను ఐక్య పోరాటాల ద్వారా సంఘటితపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట రాములు, పి. వెంకటేష్, నూర్జహాన్, శంకర్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు జంగం గంగాధర్, కొండ గంగాధర్, నన్నే సాబ్, సుజాత, నాయకులు సాయిలు, అనసూయ, అనిత, కటారి రాములు, నరసయ్య, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

## అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో బోర్గం రైతులతో సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త–బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్ స్థాయిలో కల్తీ విత్తనాలు కల్తీ పురుగుల మందులు అరికట్టాలి, రైతులకు 57 సంవత్సరాలు నిండిన వారికి 4000 రూపాయలు పింఛనివ్వాలి, అట్లాగే బోధన్ షుగర్ ఫ్యాక్టరీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు భాగంలో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రెస్ మీట్ లు తప్ప షుగర్ ఫ్యాక్టరీని ప్రారంభించాలని, ఇప్పుడు కైనా రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా ప్రధాన.కార్యదర్శి గుమ్ముల గంగాధర్ మాట్లాడుతూ ఇచ్చిన హామీలను అమలు చేయాలి లేనిపక్షంలో ఆందోళన పూనుకుంటాం. ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలకు ఇల్లు నిర్మాణం చేసి ఇవ్వాలని, రేషన్ కార్డు లేని వారందరికీ రేషన్ కార్డ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పుట్టి నాగన్న, పార్వతి రాజేశ్వర్, షేక్ నసీర్, ఒడ్డన్న, మిద్దెపెద్దలు,సిద్ధ పోశెట్టి, కాషా రవి,తో పాటు తదితరులు, పాల్గొన్నారు.

## ముదెల్లిలో శ్రీరామ కాలనీలో సిసి రోడ్డుల నిర్మాణ పనులు ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త–గాంధారి



గాంధారి మండలంలోని ముదెల్లి గ్రామంలో శ్రీరామ కాలనీలో రూ.15 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డుల పనులను నేడు ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ మరియు మండల కాంగ్రెస్ స్పోక్స్‌పర్సన్ కాగుల మోహన్ యాదవ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మోహన్ యాదవ్ మాట్లాడుతూ.. "ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. గత 15 సంవత్సరాలుగా మారిన ఎన్నో ఎమ్మెల్యేలలో ఎవరూ పట్టించుకోని ఈ కాలనీకి ప్రస్తుతం మదన్ మోహన్ సహకారంతో అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయి. కాలనీలో రోడ్లు, మురికినీటి కాలువలు, విద్యుత్ సరఫరా లభించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు," అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్రోల సాయిలు, పెద్దకాపు దేశాని సాయిలు, వడ్డే రాజు, నారాయణ రావు, రమేష్ యాదవ్, చిన్న రాజు, కిరణ్ గౌడ్, పల్లె కాశీరాం, చాకలి బాలయ్య, గులాం అలీ, వడ్నాల లక్ష్మయ్య, మంగమ్మగారి శ్రీనివాసరావు, బల్గురి రాజు, మొగులాకర్ రావు, సురేందర్, టేకుమల్లి రవి, వడ్నాల నరసింహులు, మొండి సడక్ గ్రామ అధ్యక్షులు మహబూబ్ సాబ్, డాక్టర్ చందు వినోద్ రాథోడ్, మండల వర్కింగ్ యూత్ ప్రెసిడెంట్ ప్రవీణ్ గౌడ్, వెంకటాపూర్ గ్రామ అధ్యక్షులు దేవి సింగ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక కాలనీవాసులు ఎమ్మెల్యే మదన్ మోహన్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## గిరిజనులపై ఇంత దారుణమైన దౌర్జన్యమా...

**గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ప్రకాష్ నాయక్ ఆవేదన**

టైమ్స్ ఆఫ్ వార్త –గాంధారి



కామారెడ్డి జిల్లాలోని రాజంపేట మండలంలోని షేర్ శంకర్ తండా లో గత 30 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్నా పోడుభూమిని హక్కు పత్రం పొందిన కూడా పోలీస్ బెటాలియన్ తో ఫారెస్ట్ అధికారులు 15 ఎకరాల భూమిని చిందర వందర చేసి పైపులను పగలగొట్టి అనేక నష్టం సృష్టించారు.ఇటువంటి నష్టదాయక పని జిల్లాలో ఎక్కడా కూడా జరగలేదని అన్నారు. జరిగిన నష్టాన్ని ఫారెస్ట్ అధికారులు కట్టివ్వాలని అచ్చుకట్లు వేసిన గేట్లను పునరుదించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఎందుకంటే అది కొత్త భూమి కాదు తాతాల నుంచి చేస్తున్న భూమి అటువంటి భూమి మీద దౌర్జన్యం చేయడం సరైనది కాదని అన్నారు. మరోసారి అటువంటి చర్యలకు పాల్పడితే గిరిజనగా సంఘం కఠినంగా బుద్ధి చెప్పాల్సి వస్తుందని ఆందోళన కార్యక్రమం ఉధృతం చేయాల్సి వస్తుందని, రాష్ట్రవ్యాప్త పిలుపును పిలవాల్సి వస్తుందని అన్నారు. జిల్లాలో ఎక్కడలేని ఫారెస్ట్ లొల్లి ప్రతిసారి షేర్ శంకర్ తండాల మీదనే పడి వాళ్ళ మోజు తీర్చుకుంటున్నారని అన్నారు.ఇదే తథంగం కనక కొనసాగితే గిరిజన సంఘంతో పాటు మిగతా రైతు సంఘాలను కూలి సంఘాలను కూడగట్టి ఫారెస్ట్ జిల్లా కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వసంతరావు నాయక్ సేవల నాయక్,సంధ్యా నాయక్ బాబు నాయక్ గిరిజన మహిళలు తదితరులు పాల్గొని సమస్యలను వివరించారు

## నేడే జాతీయ పతాక ఆవిష్కరణ మహోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రం తో పాటు పరిధిలోని అన్ని మండలాలలో, గ్రామాలలో, జూన్ 2 సోమవారం నాడు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాతీయ పథకం ఆవిష్కరణ వేడుకలతో పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. బాన్సువాడ డివిజన్ పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ పతాక ఆవిష్కరణ మహోత్సవం చేపట్టాలని సూచించారు. బాన్సువాడ సబ్ కలెక్టర్ కార్యాలయం ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ప్రభుత్వ పాఠశాలలో చదివి పదవ తరగతిలో మొదటి, రెండు ,ర్యాంకులు సాధించిన ఉత్తమ విద్యార్థులకు సన్మానించే కార్యక్రమం చేపట్టినట్లు ఆమె పేర్కొన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పోచారం శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా జాతీయపతా ఆవిష్కరణ మహోత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
02-05-2025


# యాదవ్, కురుమలకు రెండు లక్షల నగదు బదిలీ అమలు చేయాలి

**సొసైటీ ఎన్నికలు పశుసంవర్ధక శాఖ ఆధీనంలోనే నిర్వహించాలి**

**జి ఎం పి ఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి తుశాకుల లింగయ్య**

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



ప్రభుత్వం యాదవ్, కురుమలకు 2లక్షల నగదు బదిలీ ద్వారా రెండోవిడుత గొర్రెల పంపిణీ చేస్తామని ఇచ్చిన హామిని అమలు చేయాలని, గొర్ల కాపర్ల గ్రామీణసహకార సంఘాలకు ఎన్నికలు పాత పద్ధతిలోని పశు సమర్ధక శాఖ ద్వారానే ఎన్నికలు జరపాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి తుశాకుల లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక బోనకల్లు లో గొర్రెల, మేకల పెంపకదారుల సంఘం మండల కమిటీ సమావేశం పిక్కెల సీతారాములు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి తుశాకుల లింగయ్య హాజరై మాట్లాడుతూ గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వం యాదవ్ , కురుమలను మోసం చేసినట్టే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వ్యవహరిస్తుం దన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో యాదవ్ , కురుమలకు 2 లక్షల నగదు బదిలీ ద్వారా రెండో విడత గొర్రెల పంపిణీ చేస్తామని తమ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిందన్నారు. కానీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా హామీని నెరవేర్చకుండా పాత ప్రభుత్వం అడుగుజాడల్లో నడుస్తుందని విమర్శించారు. గొర్రెల కాపరులపై రాష్ట్ర వ్యాప్తంగా ఫారెస్టు అధికారుల దాడులు పెరుగుతున్నాయని, రైతు భీమా ఉందనే కారణం చూపి ప్రమాదవశాత్తు మరణిస్తున్న గొర్రెల కాపరులకు ఎక్స్రేషియో ఇవ్వడంలేదని, రోజురోజుకు గొర్రెల దొంగతనాలు పెరిగిపో తున్నాయని, మహబూబ్ నగర్ లో ఉన్న డక్కని జాతి గొర్రెల పరిశోధన కేంద్రం భూములు ఇతర ప్రభుత్వ సంస్థలకు కేటాయిస్తూ దాన్ని మూసివేసే కుట్రలు చేస్తున్నారని, యాదవ్, కురుమల సంక్షేమం పట్ల ప్రభుత్వానికి ఒక స్పష్టమైన విధానం లేదని, ఇప్పటికీ పశుసంవర్ధక శాఖకు ప్రత్యేక మంత్రిని కేటాయించలేదని, ముఖ్యమంత్రి దగ్గరే ఆ శాఖ ఉండటంతో ఎవరికి కలిసే అవకాశం ఇవ్వటం లేదని, శాఖ కు శాశ్వత డైరెక్టర్ని, ఇతర అధికారులను నియమిం చడం లేదని, సమస్యలను ఎవరికి మొర పెట్టుకోవాలో అర్థం కాని స్థితిలో గొర్లకాపరులున్నారని, ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ డిమాండ్లను పరిష్కరించాలని, లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సంఘం జిల్లా అధ్యక్షులు చింతల చెర్వు కోటేశ్వరరావు మాట్లాడుతూ దళారుల ప్రమేయం లేకుండా నగదు బదిలీ ద్వారా రెండవ విడుత గొర్రెల పంపిణీ చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా అన్ని గొర్రెలు, మేకలకు ప్రభుత్వమే ఉచితంగా ఇన్సూరెన్స్ చేయించాలని, సబ్సిడీ మీద జీవాలకు దాణా సరఫరా చేయాలి పశువైద్యశాలల పని వేళలు ఉదయం 7గం||లనుండి ప్రారంభించేలా మార్పులు చేయాలని, 50సం।।లు దాటిన గొర్రెల కాపరులకు నెలకు రూ.5,000/-ల పించన్ ఇవ్వాలని, వివిధ ప్రమాదాలలో చనిపోతున్న గొర్రెల కాపరులకు 10 లక్షల ఎక్స్రేషియో చెల్లించాలని, కేంద్ర ప్రభుత్వ ఎన్.ఎల్. ఎం. పథకంలో గొల్ల,కురుమ యువతకు 50శాతం రిజర్వేషన్తో గొర్రెల ఫామ్స్ ఏర్పాటుకు అవకాశం ఇవ్వాలని, పాలమూరు గొర్రెల పరిశోధనా కేంద్రానికి 200 ఎకరాల స్థలం కేటాయించి అభివృద్ధి చేయాని, పాలన సమయం ముగిసిన సొసైటీలకు అన్నింటికి వెంటనే పశుసంవర్ధక శాఖ ఆధీనంలోనే ఎన్నికలు నిర్వహిచాలని, కొత్త జిల్లాల ప్రతిపాదికన జిల్లా యూనియన్లు విడదీసి రాష్ట్ర వ్యాప్తంగా ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగళ్ల(సంతల)ను గొర్రెల పెంపకందార్ల సొసైటీలకు కేటాయించాలని తదితర డిమాండ్ల పై భవిష్యత్తులో ఉద్యమించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంఘం మండల నాయకులు పిక్కెల సీతారాములు, జోనీబోయిన గురవయ్య, మందా వీరభద్రం, పుచ్చకాయల వలరాజు, గంగదేవుల నరసింహ, ఎర్రబోయిన కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# మండల ముదిరాజ్ కమిటీ ఆధ్వర్యంలో సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



గాంధారి మండల కేంద్రంలో ఆదివారంపెద్దమ్మ ఆలయ ప్రాంగణంలో ముదిరాజ్ సంఘం గాంధారి మండల కమిటీ ఆధ్వర్యంలో గాంధారి పట్టణ ముదిరాజ్ -2 సంఘం కార్యవర్గం వారికి సన్మాన కార్యక్రమం నిర్వహించరు.ఈ కార్యక్రమం లో ముదిరాజ్ సంఘం గాంధారి మండల అధ్యక్షులు రెడ్డి రాజులు,గాంధారి పట్టణ ముదిరాజ్ సంఘం-2 అధ్యక్షులు సంగని ప్రవీణ్ కుమార్,ఉపాధ్యక్షులు అరిగె అంజయ్య,కోశాధికారి కావటి బాలయ్య,సెక్రటరీ తూర్పు రమేష్, సభ్యులు సంగని బాలయ్య, కట్టమీది బాలయ్య, సంగని శివయ్య, సంగని రాము, సంగని సురేష్, సంగని సంతోష్, సంగని రవి మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాలలో పాల్గొన్న మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజక వర్గంలో పలువురు ఆత్మీయుల శుభకార్యాలకు ఆదివారం హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి .బాన్సువాడ రూరల్ మండలం పోచారం పి ఎస్ ఆర్ హాల్ లో పోచారం గ్రామం సీనియర్ నాయకులు లతీఫ్ మేన కోడలు పెళ్లి కిహాజరైశుభాకాంక్షలు తెలియజేసారు. బాన్సువాడ పట్టణం శ్రీనివాస గార్డెన్స్ లో బాన్సువాడ సీనియర్ నాయకులు గే న్ ట్యాల బాలకృష్ణ మనవరాలు నామకరణ మహోత్సవం కు హాజరై చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసారు .రుద్రూర్ మండల కేంద్రంలో శశిరేఖ గార్డెన్స్ లో రుద్రుర్ గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు తోట గంగారం మనవరాలి నూతన వస్త్రధారణ కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ శుభకార్యాలలో బాన్సువాడ, రుద్రూర్మండలాలప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# ఇంగ్లీష్ అధ్యాపకురాలు మృతి పట్ల సంతాపం




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఇంగ్లీష్ అధ్యాపకురాలుగా పనిచేస్తున్న స్వర్ణ అనారోగ్యంతో హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది.కాగా నిజామాబాద్ మూల్యాంకన కేంద్రంలో ఆమె చిత్ర పటానికి జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపుడి రవికుమార్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి అధ్యాపకురాలిగా గుర్తింపు తెచ్చుకున్న స్వర్ణ అకాల మరణం ఇంటర్ విద్య వ్యవస్థకు తీరని లోటని అన్నారు. ప్రభుత్వ జూనియర్ అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సయ్య, పలువురు ప్రిన్సిపాల్ లు, అధ్యాపకులు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి సంతాపం ప్రకటించారు.

# పేకాట స్థావరాలపై దాడి

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలోని రావినూతల గ్రామంలో కొంతమంది వ్యవసాయ పొలాల సమీపంలో పేకాట ఆడుతున్నారాన్న విశ్వసనీయ సమాచారం రావడంతో స్థానిక ఎస్సై పొదిలి వెంకన్న సిబ్బందితో కలిసి శనివారం సాయంత్రం దాడులు నిర్వహించారు.దాడిలో పేకాట ఆడుతున్న 7మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.3100/- నగదు,పేక ముక్కలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ మేరకు ఎస్సై వెంకన్న మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# భారతీయ సంస్కృతి కాపరి అహల్యాబాయి హెూల్కర్ 300వ జయంతి వేడుకలు..

**ముఖ్య అతిధులుగా మల్కాజ్గిరి ఏంపి ఈటెల, వడ్డేపల్లి రాజేశ్వర్ రావు**

**దేశానికి అహల్యాబాయి హెూల్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమైనవి**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి




భారతీయ సంస్కృతి కాపరి అహల్యాబాయి హెూల్కర్ జయంతి సందర్భంగా బాలానగర్ డివిజన్లో నిర్వహించిన ర్యాలీలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. పుణ్య శ్లోక, లోకమాత రాణి, అహల్యాబాయి హెూల్కర్ జయంతిని పురస్కరించుకుని, బాలానగర్ డివిజన్లో వేడుకగా ర్యాలీ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్, జిల్లా బిజెపి కన్వీనర్ ఎస్.మల్లారెడ్డి హాజరయ్యారు. అనంతరం ఈటెల రాజేందర్ మాట్లాడుతూ "అహల్యాబాయి హెూల్కర్ మంచి పాలనకు, సమాజ సేవకు, ధార్మికతకు ప్రతీక. నేటి యువత ఆమె జీవితం నుంచి ఎంతో నేర్చుకోవాలి. దేశానికి ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమైనవి," అని అన్నారు. ఈ వేడుకలు అహల్యాబాయి హెూల్కర్ మహెూన్నత సేవలను స్మరించుకోవడమే కాకుండా, సమాజంలో సదాచారాన్ని ప్రోత్సహించే దిశగా కీలకంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో రాష్ట్ర, జిల్లా నాయకులు కార్యకర్తలు, పలువురు విద్యార్థులు, యువత, స్థానిక నాయకులు, సామాజిక కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# నేషనల్ ఓపెన్ కరాటే టోర్నమెంట్ పోటీలు ప్రారంభించిన ఇంచార్జి బండి రమేష్...

**తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో క్రీడలకు ప్రత్యేక ప్రోత్సాహం...బండి రమేష్**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో క్రీడలకు ప్రత్యేక ప్రోత్సాహాన్ని ఇస్తుందని ఇందుకు అవసరమైన వ్యయం ఎంతైనా భరించేందుకు సిద్ధంగా ఉందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. నేషనల్ ఓపెన్ కరాటే టోర్నమెంట్ పోటీలు ఆదివారం కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో బాకీ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభ మయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బండి రమేష్ హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో మహిళలు పురుషులను లేకుండా ప్రతి ఒక్కరికి ఆత్మ రక్షణ కోసం దృఢంగా ఉండాలని దీనికోసం ఆటలు ఎంతో ఉపయోగపడతా యన్నారు. అందులో ప్రత్యేకంగా కరాటే ఆత్మ రక్షణతో పాటు శారీరకంగా మానసికంగా వ్యక్తికి ఎంతో ధైర్యాన్ని ఇస్తుందన్నారు. అంతేకాకుండా క్రీడలు వ్యక్తుల మధ్య సత్సంబంధాలను పోటీ తత్వాన్ని పెంపొందిస్తాయన్నారు. దేశాల మధ్య వారధిగా కూడా క్రీడలు దోహదపడతాయన్నారు. రాష్ట్రంలో ఆటలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తోందన్నారు. ఇందుకోసం నిధులు సైతం విరివిగా ఖర్చు పెడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ పుష్ప రెడ్డి, వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, రమణ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా చిరుమర్తి రాజు పుట్టినరోజు వేడుకలు...

**శుభాకాంక్షలు తెలిపిన సేవా తత్పరులు దాసరి రాహుల్ ప్రదీప్, రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ,**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర నాయకులు చిరుమర్తి రాజు పుట్టినరోజు సందర్భంగా కూకట్ పల్లి భాగ్యనగర్ కాలనీ లో చిరుమర్తి రాజుని శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించి ఘనంగా నిర్వహించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన సేవ తత్పరులు దాసరి రాహుల్ ప్రదీప్, తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ, తెలంగాణ రాష్ట్ర విద్యుత్ బిసి ఉద్యోగ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు జి బ్రహ్మేంద్రరావు, ఆకుల వీరస్వామి, విలేకరులు మహేష్, నవీన్ గౌడ్, అర్జున్, మారుతి సాగర్, అనిల్, సత్య, సైదులు తదితరులు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# కల్తీ విత్తనాలను అరికట్టాలి..

**అఖిలభారత ఐక్య రైతు సంఘం డిమాండ్...**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / రెంజల్



అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రెంజల్ మండలంలోని బోర్గం గ్రామంలో ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈసమావేశంలో సంఘం నాయకులు రైతుల సమస్యలపై గళమెత్తారు.సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మల గంగాధర్ మాట్లాడు తూ.. డివిజన్ స్థాయిలో కల్తీ విత్తనాలు, కల్తీ పురుగుల మందులను అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతులు తీవ్రంగా నష్టపోకుండా ఉండేందుకు తక్షణమే ఈసమస్యపై దృష్టి సారించాలని కోరారు.అలాగే, 57సంవత్సరాలు నిండిన రైతులకు నెలకు రూ. 4000 పెన్షన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.వృద్ధాప్యంలో రైతులకు ఆర్థిక భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన అన్నారు. ముఖ్యంగాబోధన్ షుగర్ ఫ్యాక్టరీపై ఎన్నికల్లో ఇచ్చిన హామీలను బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి నెరవేర్చాలని గుమ్మల గంగాధర్ డిమాండ్ చేశారు. ప్రెస్ మీట్లకు మాత్రమే పరిమితం కాకుండా,వెంటనే షుగర్ ఫ్యాక్టరీని ప్రారంభించాలని, రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని,అలాగే రేషన్ కార్డులు లేని వారందరికీ తక్షణమే రేషన్ కార్డులు మంజూరు చేయాలని ఈసందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో పుట్టినాగన్న, పార్వతి రాజేశ్వర్, షేక్ నసీర్, ఒడ్డన్న, మిద్దెపెద్దలు, సిద్ధ పోశెట్టి, కాషా రవితో పాటు పలువురు సంఘం నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సిందూర్‌ను కూడా వదల్లేదు.. మమతా బెనర్జీపై అమిత్‌షా ఫైర్



కోల్‌కతా: ముస్లింల ఓటు బ్యాంకు కోసమే ఆపరేషన్ సిందూర్, వక్ఫ్ సవరణ చట్టాన్ని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ వ్యతిరేకిస్తున్నారని కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా అన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు వ్యతిరేకంగా మాట్లాడటం ద్వారా ఈ దేశంలోని తల్లులు, సోదరీమణులను అగౌరవపరుస్తున్నారని తప్పుపట్టారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర మహిళలంతా ముఖ్యమంత్రికి, టీఎంసీకి గట్టి గుణపాఠం చెప్పాలన్నారు. ఆపరేషన్ సిందూర్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బీజేపీ రాజకీయం చేస్తున్నాయని మమతాబెనర్జీ ఇటీవల ఆరోపించారు. జాతి భద్రతను నిర్ణయించే ఎన్నికలు : కోల్‌కతాలోని నేతాజీ ఇండోర్ స్టేడియంలో బీజేపీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి అమిత్‌షా ఆదివారం నాడు మాట్లాడుతూ, రాష్ట్రంలో రాబోయే ఎన్నికలు బెంగాల్ భవిష్యత్తును మాత్రమే కాకుండా జాతి భద్రతను నిర్ణయించే ఎన్నికలని అన్నారు. బంగ్లాదేశీయుల కోసం దేశ సరిహద్దులను మమతా బెనర్జీ తెరిచిపెట్టారని ఆరోపించారు. చొరబాటుదారులను రాష్ట్రంలోకి అనుమతిస్తున్నారని, వారిని అడ్డుకోవడం ఆమె వల్ల కాదని, ఒక్క బీజేపీ ప్రభుత్వం మాత్రమే ఆపని చేయగలదని చెప్పారు. సరిహద్దుల్లో బీఎస్ఎఫ్ ఆపరేషన్, కంచె కోసం భూములు కేటాయించమని అడిగినా ఆమె కేటాయించలేదని మండిపడ్డారు. అందువల్లే చొరబాట్లు కొనసాగుతున్నాయని ఆరోపించారు. 'అధికారం కోసం, ఓటు బ్యాంకు పెంచుకునేందుకు ఇవన్నీ చేస్తున్నారు. మీ తర్వాత మీ మేనల్లుడు సీఎం కావచ్చు. కానీ ఇదెంతమాత్రం కొనసాగనీయరాదు' అని అమిత్‌షా అన్నారు.

TIMES OF VARTHA (02-06-2025)MADKMADKA_nelgiri main pages (13-02).qxd 6/2/2025 1:44 AM Page 6



# ముగిసిన పద్మశాలి సంఘం ఎన్నికల నామినేషన్లు

### అధ్యక్ష పదవికి ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు

### ప్రధాన కార్యదర్శి పదవికి ఒక్కరు నామినేషన్ దాఖలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-





పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఎన్నికల కోసం నామినేషన్ల ప్రక్రియ ఆదివారం ముగిసింది. తొలిరోజు అధ్యక్ష స్థానానికి అడిచెర్ల నాగేందర్, బత్తుల శ్రీనివాస్ లు , ప్రధాన కార్యదర్శి పదవికి దానపెల్లి తిరుపతి లు నామినేషన్లు వేయగా, చివరి రోజు ఆదివారం అధ్యక్ష స్థానానికి బత్తుల సతీష్ బాబు నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల ముగింపు సమయానికి ముగ్గురు అభ్యర్థులు అధ్యక్ష పదవికి నామినేషన్లు దాఖలు చేయగా, ప్రధాన కార్యదర్శి పదవికి ఒకే ఒక్క నామినేషన్ దాఖలు అయ్యింది. దీంతో అధ్యక్ష పదవికి ఎన్నికలు జరుగుతుండగా, ప్రధాన కార్యదర్శి పదవికి నామినేషన్ వేసిన తిరుపతి ఏకగ్రీవంగా ఎన్నిక కానున్నారు. నామినేషన్ ల ఉపసంహరణకు జూన్ 3 వరకు గడువు ఉండగా ఎవరు బరిలో ఉంటారో వేచి చూడాలి. నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పోటీలో ఉన్న అభ్యర్థులు జూన్ 13 లోపు వ్యక్తిగతంగా సోషల్ మీడియాలో ప్రచారం ముగించాలని, జూన్ 15న ఎన్నికలు పద్మశాలి సంఘం కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని సంఘం అడహాక్ కమిటీ సభ్యుడు పుట్ట సదానందం తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా కుల బాంధవులు సహకరించాలని ఆయన కోరారు.

### కుల బాంధవుల మద్దతు సతీష్ బాబు కేనా...?

పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్ష స్థానానికి బరిలో నిలిచిన బత్తుల సతీష్ బాబు కే కుల బాంధవులు మద్దతు తెలుపుతున్నారనే చర్చ పట్టణంలో జోరుగా సాగుతుంది. వ్యాపార రంగంలో, జర్నలిస్ట్ గా అంచెలంచెలుగా ఎదుగుతున్న సతీష్ బాబు కుల బాంధవులు ప్రోత్సాహంతోనే అధ్యక్ష బర్రిలో నిలిచా రనే గుసగుసలు వినిపిస్తున్నాయి. స్వతహాగా వ్యాపారి కావడం, ప్రజలతో, వ్యాపారస్తులతో సత్సంబంధాలు కలిగి ఉండడం, ఇదే సందర్భంలో అధికార పార్టీతో పాటు, పలు రాజకీయ పార్టీలతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉండడం, జర్నలిస్టుగా కొనసాగడం ఆయనకు కలుసొచ్చే అంశాలు. దీనికి తోడు యువకుడు కావడం, పద్మశాలి సంఘంలో యువతరం సభ్యత్వం అధికంగా తీసుకోవడం, యువత ఆయన వైపు నిలబడే అవకాశాలు ఎక్కువగా కలవని కొంతమంది కుల బాంధవులు చర్చించుకుంటున్నారు. జూన్ 15న జరగనున్న ఎన్నికల్లో బత్తుల సతీష్ బాబు ఎన్నిక లాంచనమే అని ఆయన అనుచరులు సోషల్ మీడియాలో ప్రచారం నిర్వహించడంతో పాటు కుల బంధువులను వ్యక్తిగతంగా కలిసి, ముమ్మరంగా ప్రచారం చేపడుతూ, సతీష్ బాబు కు అండగా నిలబడుతున్నారు. యువకుడు, అన్ని వర్గాల ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉన్న సతీష్ బాబు వైపే కుల బాంధవులు ముగ్గు చూపుతారా అనేది జూన్ 15 వరకు వేచి చూడాలి.

### కుల బాంధవుల ప్రోత్సాహంతో సంఘం అభివృద్ధికి కృషి : బత్తుల సతీష్ బాబు

పద్మశాలి సంఘం అధ్యక్ష పదవికి యువకుడైన తాను కుల బంధువుల ప్రోత్సాహంతోనే బరిలో నిలిచానని, అందరి సహకారంతో అధ్యక్షునిగా విజయం సాధించి, సంఘం అభివృద్ధికి పాటుపడతానని స్పష్టం చేశారు. పద్మశాలి సమాజంలో ఇప్పటివరకు కుల అభివృద్ధి కోసం యువత ముందుకు రాలేదని, సమాజాభివృద్ధి యువతరం చేతిలోనే ఉందని, యువత, కుల బాంధవుల ప్రోత్సాహంతో సంఘాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకు వెళ్తానని స్పష్టం చేశారు. పద్మశాలి కుల బాంధవులందరూ తనను ఆదరించి, గెలిపించాలని ఆయన కోరారు.

# టిఎన్జీవో ఆధ్వర్యంలో పదవి విరమణ అధికారికి ఘన సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

రెవెన్యూ శాఖలో సుదీర్ఘకాలంగా విశిష్ట సేవలు అందించి శనివారం పదవీ విరమణ పొందిన జిల్లా అదనపు కలెక్టర్ సభ మోతిలాల్ ను టీఎన్జీవో జిల్లా నాయకులు ఘనంగా సన్మానించారు. శనివారం నిర్వహించిన జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్ పదవీ విరమణ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ హాజరై, ఆయనను ఘనంగా సన్మానించారు. టిఎన్జీవో ఆధ్వర్యంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి ఈ కార్యక్రమానికి హాజరై, సబావత్ మోతిలాల్, విమల దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ రెవెన్యూ శాఖలో సుదీర్ఘకాలం సేవలందించి, మంచి పేరు సంపాదించారని తెలిపారు. ఆయన శేష జీవితం ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావు, కోశాధికారి సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, కేజీయా రాణి, రామ్ కుమార్, తిరుపతి, సంయుక్త కార్యదర్శి సునీత, ప్రభు, మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్ బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షుడు వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు మోసిన్ లు పాల్గొన్నారు.

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ముస్తాబైన పరేడ్ గ్రౌండ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్




తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ ను అన్ని విధాలుగా ముస్తాబు చేశారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ఇప్పటికే అధికారులతో సమీక్ష నిర్వహించి వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు. ఈ వేడుకలకు రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రి ముఖ్య అతిథిగా హాజరై ఉదయం 10 గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. అంతకుముందు వినాయకనగర్ లోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ అమరవీరులకు ముఖ్య అతిథితో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు శ్రద్ధాంజలి ఘటించనున్నారు. రాష్ట్ర అవతరణ వేడుకలలో లోటుపాట్లకు తావులేకుండా, పరేడ్ మైదానాన్ని సుందరంగా ముస్తాబు చేశారు. ప్రభుత్వం అట్టహాసంగా ఈ వేడుకలను చేపడుతున్న నేపథ్యంలో మరింత విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు.

# విద్యార్థులు ప్రపంచస్థాయి జ్ఞానాన్ని పొందాలి

### బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి

### విద్యార్థికి ల్యాప్ టాప్ అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



విద్యార్థులు ప్రపంచంతో పోటీపడే విధంగా చదువులో ముందుకు సాగాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి తెలిపారు. జిల్లాలోని కాసీపేట మండలం ముత్యంపల్లి గ్రామానికి చెందిన తీగల శ్రీనివాస్ రావు, సుజాత ల కుమారుడు అశ్రిత్ సెంట్రల్ యూనివర్సిటీలో ప్రవేశ పొందిన సందర్భంగా ఆదివారం బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యార్థికి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట్ స్వామి శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపి, ల్యాప్ టాప్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వినోద్ మాట్లాడుతూ, ఉన్నత విద్యతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందన్నారు. విద్యార్థులు ఉన్నత విద్యాభ్యాసానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. జాతీయస్థాయి జేఈఈ ఎంట్రన్స్ లో మంచి ర్యాంక్ సాధించి, సెంట్రల్ యూనివర్సిటీ ప్రవేశం పొంది, విద్యను అభ్యసిస్తున్న తీగల అశ్రిత్ భవిష్యత్తులో గొప్ప స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థుల ఉన్నత విద్యను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో వారికి ల్యాప్ టాప్ లను అందజేస్తుందని తెలిపారు. ఎల్లప్పుడు విద్యార్థులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండంగా ఉంటుందని స్పష్టం చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కాసీపేట మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్ మాట్లాడుతూ, కాసీపేట మండలం నుండి ఆశ్రిత్ సెంట్రల్ యూనివర్సిటీతో విద్యను అభ్యసించడం అభినందనీయమన్నారు. బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కాసీపేట మండల కాంగ్రెస్ నాయకులుతో కలిసి ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ, కాంగ్రెస్ పార్టీ కాసీపేట మండల ప్రధాన కార్యదర్శి మైదం రమేష్, నాయకులు మెరుగు శ్రీనివాస్, విద్యార్థి తండ్రి తీగల శ్రీనివాస్ రావు లు పాల్గొన్నారు.

# సౌత్ జోన్ నేషనల్ క్రీడాకారిణి సంకీర్తనకు ప్రశంసలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



సౌత్ జోన్ నేషనల్ హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలలో ప్రాతినిధ్యం వహించిన నిజామాబాద్ జిల్లా క్రీడాకారిని సంకీర్తనను నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సత్కరించారు. ఇటీవల తమిళనాడు రాష్ట్రంలో జరిగిన సౌత్ జోన్ హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ లో తెలంగాణ రాష్ట్ర జట్టు తరఫున సంకీర్తన ప్రాతినిధ్యం వహించడం పట్ల అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. కార్యక్రమంలో జిల్లా పేట సంఘం అధ్యక్షుడు టి. విద్యాసాగర్ రెడ్డి చేతులమీదుగా ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గంగా మోహన్ చక్రవర్తి, పింజ సురేందర్, కోశాధికారి గట్టడి రాజేష్, ఫిజికల్ డైరెక్టర్ సదమస్తుల రమణ, పీఈటీలు మాధురి, సంజీవ్, సీనియర్ హ్యాండ్ బాగ్ క్రీడాకారులు రాహుల్, సాయి, విష్ణు, సాయి శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.

# మామిడిపల్లి గ్రామ కాంగ్రేస్ కమిటీ ఎన్నిక

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండల మామిడిపల్లి గ్రామ కాంగ్రేస్ పార్టీని, మండల అధ్యక్షులు రవిప్రకాష్ ఆధ్వర్యంలో ఆదివారం ఏకాగ్రీవంగా ఎన్నుకొన్నారు.కాంగ్రేస్ పార్టీ గ్రామకమిటి అధ్యక్షులుగా దేవతి లింగన్న, ఉపాధ్యక్షులు చింత సుదర్శన్, ప్రధాన కార్యదర్శి వి. రాంచందర్, కోశాధికారి జి. జగదీశ్, కార్యదర్శి జి. అనిల్, సలహాదారులుగా డి బోజేందర్, లు ఏకాగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భముగా నూతనఏమిటి మాట్లాడుతూ,కాంగ్రేస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని వచ్చే సంస్థాపన ఎన్నికల్లో పార్టీ నాయకుల గెలుపుకోసం కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో మండల నాయకులతోపాటు గ్రామ కాంగ్రేస్ పెద్దలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

మండలంలోని పొన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006- 07 లో 10వ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఆదివారం గ్రామంలోని పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో పూర్వ విద్యార్థులందరూ ఒకచోట చేరి, చిన్ననాటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. బాల్య మిత్రులందరు పరస్పరం కలుసుకొని ఒకరి యోగక్షేమాలు మరొకరు అడిగి తెలుసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పి, ప్రయోజకులుగా తీర్చిదిద్దిన ఆనాటి ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు.అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, సుదీర్ఘ కాలం అనంతరం బాల్య మిత్రులు కలిసి, చదువుకున్న పాఠశాల లో కలుసుకొని, ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనడం జీవితంలో మరిచి పోలేనిదని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు రవి, శ్రీనివాస్, నగేష్, రాంచందర్, తిరుమల, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల బందోబస్త్ ఏర్పాట్లను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్



జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. భద్రతా చర్యల్లో భాగంగా చేపడుతున్న బందోబస్తు ఏర్పాట్లను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఆదివారం సాయంత్రం పర్యవేక్షించారు. ఈ వేడుకలకు ప్రజా ప్రతినిధులు, అధికారులు, పుర ప్రముఖులు హాజరు కానున్న దృష్ట్యా ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా భద్రతా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్) బస్వా రెడ్డి, అదనపు డిసిపి (ఏఆర్) కె. రామచంద్రరావు, నిజామాబాద్ టౌన్ ఏసిపి రాజా వెంకట్ రెడ్డి, ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ, నార్త్ ఎమ్మార్వో బి. విజయ్ కాంత్ రావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, టౌన్ 1 ఎస్ హెచ్ ఓ రఘుపతి, రిజర్వ్ ఇన్స్పెక్టర్స్ తిరుపతి, శ్రీనివాస్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 3నుండి రెవెన్యూ సదస్సులు..

### ఎమ్మార్వో దత్తాత్రి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



రైతుల భూసమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త భూభారతి ఆర్ఓఆర్ చట్టం అమలుకు జూన్ 3వ తేదీ నుండి 20వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.ఈ మేరకు ఎడపల్లి మండలంలో జూన్ 3వ తేదీ నుండి 16వ తేదీ వరకు మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం రెవెన్యూ సదస్సులు నిర్వహించబడతాయని ఎడపల్లి ఇంచార్జి తహసీల్దార్ దత్తాత్రి తెలియజేశారు.3వ తేదీన జమ్లం, 4న పోచారం, 5న బ్రాహ్మణ పల్లి, 6నమంగళ్ పహాడ్, 9న జైతాపూర్, 10న జాన్కంపేట,11న అంబం, 12న కుర్నాపల్లి, 13న ఠానాకలాన్, 16న ఎడపల్లి గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు ఉంటాయని, ఈసదస్సులను రైతులు సద్వినియోగం చేసుకొని తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు.

TIMES OF VARTHA (02-06-2025)MADKMADKA_nelgiri main pages (13-02).qxd 6/2/2025 1:44 AM Page 7

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
02-05-2025


### రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో

# ఏడుగురు పోలీసులకు ఉత్తమ సేవ, సేవ పథకాలు



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులకు, సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మహోన్నత సేవ పథకాలను ప్రకటించింది. వీటిలో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్లకు చెందిన అధికారులు, సిబ్బంది ఏడుగురికి ఉత్తమ సేవ, సేవ పథకాలు లభించాయి. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ బి శ్రీనివాస్ రావు తెలంగాణ రాష్ట్ర పోలీస్ మహోన్నత సేవ పథకం పొందారు. అదేవిధంగా పెద్దపల్లి జోన్ డిసిపి పి కరుణాకర్, బెల్లంపల్లి సిఏఆర్ ఏసిపి సిహెచ్ ప్రతాప్, రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ పి సహదేవ్ సింగ్, గోదావరిఖని 2 టౌన్ ఏఎస్ఐ ఎస్ సుధాకర్, రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ వి మల్లేశం, గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ఎం సత్యం లు తెలంగాణ రాష్ట్ర పోలీస్ సేవ పథకాలు పొందారు. ఈ సందర్భంగా వీరిని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, కమిషనరేట్ పరిధిలోని ఉన్నత అధికారులు, సహచర పోలీస్ సిబ్బంది అభినందించారు.

## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన వేడుకలలో పాల్గొనేందుకు జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలోని సింగరేణి అతిథి గృహానికి ఆదివారం విచ్చేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు (ప్రోటోకాల్, పౌర సంబంధాలు) హర్కర వేణుగోపాల్ రావును జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎం కృష్ణమూర్తి, ఏసిపి ప్రకాష్, తహశీల్దార్ సంతోష్ లు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి రద్దు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. ప్రజలు, అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

## లెదర్ ఇండస్ట్రియల్ పార్క్ జేఏసీ జిల్లా, పట్టణ కమిటీలు ఎన్నిక

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



లెదర్ పార్క్ సాధన సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో లెదర్ ఇండస్ట్రియల్ పార్క్ జేఏసీ జిల్లా, పట్టణ కమిటీలను ఎన్నుకోవడం జరిగిందని లెదర్ పార్క్ సాధన చర్మకార వృత్తిదారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొలుగూరి విజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లెదర్ ఇండస్ట్రియల్ పార్క్ జేఏసీ పట్టణ కన్వీనర్ గా నేరువట్ల శ్రీనివాస్, కో కన్వీనర్లు గా మంతెన శ్రీనివాస్, ముల్కల్ల రమేష్, కే రామకృష్ణ, నందిపేట రాజు, నేరువట్ల సుజిత్, గడ్డం అనిల్, కొలుగూరి పృధ్వీరాజ్, బత్తుల సరిత, బొడ్డు వినోద, సకినాల సాయి కృష్ణ, ఎంవి గుణ, కాసీపేట స్వామి, తోకల నిరోషా, గౌరవాధ్యక్షుడిగా ఉప్పులేటి నరేష్ లను ఎన్నుకోవడం జరిగిందన్నారు. అదే విధంగా జిల్లా జేఏసీ గౌరవ అధ్యక్షుడిగా పుల్లూరి లక్ష్మణ్, జిల్లా కన్వీనర్ గా చిప్పకుర్తి ఐలయ్య, కో కన్వీనర్ లుగా జంగంపల్లి రామస్వామి(మంచిర్యాల), పల్లె సమ్మయ్య (బెల్లంపల్లి), నందిపేట రవి, దరిపల్లి కనకయ్య, సిర్ర దివాకర్, నేరెళ్ల శంకరయ్య, ఎలుకలపల్లి మల్లేష్, సుద్దాల జనార్దన్, అసంపల్లి రాయమల్లు, బచ్చలి నరసయ్య, వేల్పుల కిరణ్, చిలుముల కుమార్, మామిడిపల్లి ప్రకాష్, కొంకటి శ్రీనివాస్, కాసీపేట స్వామి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ, లెదర్ ఇండస్ట్రియల్ పార్క్ సాధనే లక్ష్యంగా కృషి చేస్తామని తెలిపారు.

## రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సొంతింటి పథకాన్ని అమలు చేయాలి

### ఎస్సిఈయు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తుమ్మల రాజారెడ్డి, మంద నరసింహారావు లు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



తెలంగాణ 11వ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సింగరేణి కార్మికుల చిరకాల స్వప్నమైన సొంతింటి పథకాన్ని అమలు చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జేబిసిసిఐ సభ్యుడు మంద నరసింహారావు ఆదివారం ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత కొద్ది సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వంలో, రాష్ట్ర ప్రభుత్వంలో ప్రజా ప్రతినిధులు ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు ఉండాలనే అంశం మీదా ఎన్నికల నేపథ్యంలో మాత్రమే మాట్లాడుతూ కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలోని అతి పెద్ద సంస్థ అయిన సింగరేణి రాష్ట్రంలో ఏడు జిల్లాలలో విస్తరించి, రాష్ట్రానికి, దేశానికి వెలుగులు ఇస్తున్న సంస్థగా పేరు పొందుతుందన్నారు. సింగరేణి కార్మికులకు మాత్రం రిటైర్మెంట్ అయిన తర్వాత సొంతిల్లుకు సైతం నోచుకోలేని పరిస్థితి ఏర్పడుతుందని, 30 సంవత్సరాలు సింగరేణిలో పనిచేసిన తర్వాత పిల్లల చదువులకు, పెళ్లిళ్లకు, కుటుంబాల ఆరోగ్య పరిస్థితులకే డబ్బులు సరిపోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంబికాదర్బార్ బత్తి అగరబత్తి కి సంబంధించిన చిన్న కంపెనీల నుండి రిలయన్స్ ఇలాంటి అతి పెద్ద కంపెనీల వరకు వివిధ సంస్థల్లో వారి సంస్థల పేరు మీద సొంత ఇల్లులతో కాలనీలు ఉన్నప్పటికీ మన సింగరేణిలో మాత్రం అటువంటి పరిస్థితి లేదని తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాలలో కాంగ్రెస్ ప్రభుత్వ ఎమ్మెల్యేలను కార్మికులు, కార్మిక కుటుంబాలు సొంతింటి కల అమలు చేస్తారని నమ్మి, కార్మికులంతా ఏకతాటిగా ముందుకు వచ్చి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించినారని గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం 11వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సింగరేణి కార్మికులకు 250 గజాల స్థలంలో సొంతిల్లు నిర్మాణానికి హామీ ఇచ్చి వెంటనే ఆ పనులు ప్రారంభించి, సహకరించాలని కోరారు.

### పారిశుద్ధ కార్మికులతో పరిశుద్ధ నివారణ అవగాహన సదస్సు స్వచ్ఛత పోటీలు అవార్డుల పంపిణీ

### భువనగిరి మున్సిపల్ కమిషనర్ రాజలింగం వివరణ

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

# 100 రోజుల్లో 50 కార్యక్రమాలు



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కనిగిరి పురపాలక సంఘం ఆధ్వర్యంలోని వార్డులలో 100 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశామని భువనగిరి మున్సిపల్ కమిషనర్ జి రాజు లింగం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా భువన గిరి పురపాలక సంఘ అధికారులు మరియు సిబ్బందితో ఆది వారం మున్సిపల్ కమిషనర్ జి.రామలింగం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 100 రోజుల అమలు చేయనున్న ప్రణాళికలో భాగంగా మొత్తం 51 యాక్టివిటీస్ లను తేది.02.06.2025 నుండి తేది10.09.2025 వరకు మున్సిపల్ అధికారులు సిబ్బంది నిర్వహించబడు కార్యక్రమాలను వివరించారు. అందులో భాగంగా ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణ పనులు, పెద్ద మురికి కాలువలు, నాళాలు, సోషల్ మీడియా క్యాంపెయిన్, పొడి,తడి చెత్తలపై ఇంటింటికి అవగాహన సమావేశాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా వాల్ పెయింటింగ్స్, పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణ, దోమల నివారణ, పరిశుద్ధ కార్మికులకు హెల్త్ క్యాంప్స్, ర్యాలీలు నిర్వహించడం, స్వచ్ఛత కాంపిటీషన్స్, అవార్డులు, క్విజ్ కాంపిటీషన్స్, పెయింటింగ్స్, రంగోలి కాంపిటీషన్, ఆర్ట్ ఎగ్జిబిషన్స్, భువన్ సర్వే, ట్రేడ్ లైసెన్స్ గుర్తించుట, ఇంటి నల్ల కనెక్షన్లను ఆన్లైన్ చేయుట, మహిళా సంఘాల ప్రోడక్ట్ మేలా, స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్, వీధివిక్రయదారుల సంఘాలు ఏర్పాటు చేయుట, మహిళా సంఘాల వారికి బ్యాంకు లింకేజీ ఇచ్చుట, స్ట్రీట్ వెండింగ్ జోన్లను సమీక్షించుట, కొత్త మహిళా సంఘాలు ఏర్పా టు చేయుట, ఓవర్ హెడ్ టాంక్స్ శుభ్రం చేయుట, లోతట్టు ప్రాంతాలు మరియు పోథోలోస్ పూడ్చుట, ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహించడం, శిథిలావస్థలో ఉన్న భవనాలను తొలగించడం, మురికి కాలువ మరియు నాళాలపై మెష్ ఏర్పాటు చేయుట, జంక్షన్స్ అభివృద్ధి చేయుట, అనిమల్ బర్త్ కంట్రోల్ బర్త్ పై క్యాంపెయిన్ నిర్వహించటం, ఇంకుడు గుం తల నిర్మాణం చేయుట, చిల్డ్రన్ పార్క్ అభివృద్ధి చేయుట, వన మహోత్సవం నిర్వహించుట, ప్రొఫైలింగ్ ఆఫ్ వేస్ట్ పిక్కర్స్, క్లోరినేషన్ టెస్టు నిర్వహించడం మొదలగు పనులను పట్టణంలో అమలు చేయుటకు గాను వాటి అధికారులకు మరియు రిసోర్స్ పర్సన్ లకు శ్రీయుత కమిషనర్ గారు దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఇట్టి వంద రోజులు ప్రణాళికలలో అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండి పూర్తిస్థాయిలో అమలు చేయా లని ఆదేశించారు. ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రజలు ప్రజల ందరూ ఇందులో పాల్గొని సహకరించాలని పిలుపునిచారు..

## సొంతింటి కలను సహకారం చేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వం

### మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

రాష్ట్రంలో కొలువైన కాంగ్రెస్ ఇందిరమ్మ ప్రభుత్వం నిరుపేదల సొంతింటి కలను సహకారం చేస్తుందని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తెలిపారు. ఆదివారం జిల్లాలోని మంచిర్యాల నియోజకవర్గంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు నియోజకవర్గంలోని దండేపల్లి మండలానికి చెందిన 588 మంది లబ్ధిదారులకు, లక్షెట్టిపేట్ మండలానికి చెందిన 477 మంది లబ్ధిదారులకు, లక్షెట్టిపేట్ మున్సిపాలిటీకి చెందిన 237 మంది లబ్ధిదారులకు, హాజీపూర్ మండలానికి చెందిన 281 లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తూ, ఇచ్చిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని తెలిపారు. ఇప్పటివరకు నియోజకవర్గంలోని దండపల్లి మండలంలో 692 మంది లబ్ధిదారులకు, లక్షెట్టిపేట్ మండలం, మున్సిపాలిటీకి 931 మంది లబ్ధిదారులకు, హజీపూర్ మండలంలో 445 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లను అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పైలట్ ప్రాజెక్టు కింద ఎన్నికైన ధర్మరావుపేట్, ర్యాలీ, కొత్తూరు గ్రామాల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావును శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళా, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా టీఎన్జీవో నాయకుడు మల్లయ్య జన్మదిన వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



టిఎన్జీవో కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య జన్మదిన వేడుకలు ఆదివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని టిఎన్జీవో భవన్లో టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి, జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లయ్య కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా టీఎన్జీవో సభ్యులు మల్లయ్య ను శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, మల్లయ్య ఇదేవిధంగా మరిన్ని జన్మదిన వేడుకలు నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావు, కోశాధికారి సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, కేజియా రాణి, రామ్ కుమార్, తిరుపతి, సంయుక్త కార్యదర్శి సునీత, ప్రభు, రవికిరణ్, వెంకటకృష్ణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రావణ్, మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షుడు వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు మోసిన్ లు పాల్గొన్నారు.



**యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు) గా ఏ.భాస్కర్ రావు ఆదివారం పదవి బాధ్యతలు చేపట్టారు. గతంలో యాదగిరి గుట్ట ఈ ఓ గా, గతంలో భువనగిరి ఆర్డీవోగా విధులు నిర్వహించారు.**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
02-05-2025


# బిఆర్ఎస్ రజతోత్సవ వేడుకలకు డల్లాస్ ముస్తాబు



**హైదరాబాద్ :** అమెరికాలోని డల్లాస్‌లో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల నిర్వహణ సందర్భంగా జరిగే బారీ బహిరంగ సభ కు డల్లాస్ నగరం ముస్తాబైంది. బిఆర్ఎస్ గ్లోబల్ ఎన్ఆర్ఐ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేడుకల్లో పాల్గొనేందుకు అమెరికా సంయుక్త రాష్ట్రాల్లోని వివిధ నగరాల నుంచి తెలంగాణ వాదులు ఇప్పటికే డల్లాస్ చేరుకున్నారు. బిఆర్ఎస్ ఎన్ఆర్ఐ విభాగంతో పాటు రాయలసీమ ప్రాంతానికి చెందిన ఎన్ఆర్ఐలు, తానా, ఆటా సంస్థల ప్రతినిధులతో పాటు, సభకు ఏ రాజకీయ పార్టీతో సంబంధంలేని తెలుగువాళు అధిక సంఖ్యలో తరలివచ్చారు. 2001 నుంచి 2014 దాకా కెసిఆర్ నాయకత్వంలో ఎన్ఆర్ఐలు తమ స్థాయిలో పోరాటంలో భాగస్వాములయ్యారు. తెలంగాణ రాష్ట్రం కోసం అమెరికాలో జరుగుతున్న పోరాటాలకు ప్రపంచవ్యాప్తంగా ఎన్ఆర్ఐలు ఉద్యమించారు. కాంగ్రెస్ నాయకత్వంలోని యూపిఎ ప్రభుత్వం, యూఎస్‌లో బిఆర్ఎస్ ఎన్ఆర్ఐలు టిడిఎఫ్, ప్రతినిధులతో కలిసి అనేక నిరసన కార్యక్రమాలు చేపట్టారు. నాటి యూపీఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీ, నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ సహా పలువురు కేంద్ర మంత్రులు అమెరికాలో పర్యటించిన సందర్భంలో తెలంగాణ వాదులు తీవ్రస్థాయిలో నిరసన వ్యక్తం చేశారు. న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితి సాధారణ సభలో పాల్గొనేందుకు యూఎస్‌ఎ వచ్చిన నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ సహా పలువురిని నిలదీసిన సందర్భాన్ని తెలంగాణ ఎన్ఆర్ఐ డల్లాస్ సభ నేపథ్యంగా గుర్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ పురోభివృద్ధికి వడివడి అడుగులు, పదేండ్లు తెలంగాణ సాధించిన ప్రగతిని ఎన్ఆర్ఐలు నెమరువేసుకున్నారు. గత పది రోజులుగా బిఆర్ఎస్ ఎన్నారై యూఎస్ చైర్మన్ మహేశ్ తన్నీరు, ఎన్ఆర్ఐ గ్లోబల్ కోఆర్డినేటర్ మహేష్ బిగాల సహా యూఎస్‌లోని ఎన్ఆర్ఐ విభాగానికి తోడు పార్టీ ముఖ్య నాయకులు, మాజీ మంత్రులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన సన్నాహక సమావేశాల సందర్భంగా తెలంగాణ వాదులు ప్రదర్శించిన ఉత్సాహం, ఆసక్తి డాక్టర్ పెప్పర్ ఎరినా సాక్షిగా తొణికిసలాడింది.

### డల్లాస్‌లో కెటిఆర్..బిఆర్ఎస్ శ్రేణుల ఘనస్వాగతం

అమెరికా పర్యటనలో భాగంగా డల్లాస్ చేరుకున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌కు బిఆర్ఎస్ (ఎన్ఆర్ఐల) యూఎస్‌ఎ విభాగ ప్రతిని ధులు ఘన స్వాగతం పలికారు. భారీ సంఖ్యలో తెలంగాణ ఎన్ఆర్ఐలు, పార్టీ ముఖ్య నాయకులు కెటిఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అమెరి కాలోని డల్లాస్‌లో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సంబురాలు అంగరంగం వైభవంగా జరుగుతున్నాయి. డల్లాస్‌లో డాక్టర్ పెప్పర్ ఎరినా ప్రాంగణం లో జరగనున్న బిఆర్ఎస్ రజతోత్సవాలు, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ హాజరు కానున్నారు. ఈ సందర్భంగా మహేష్ బిగాల మాట్లాడుతూ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ డల్లాస్ చేరుకున్నారన్నారు, పెద్ద ఎత్తున బిఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారన్నా రు. అమెరికాలో వివిధ రాష్ట్రాలలో ఉన్న తెలుగు వారందరూ డల్లాస్‌కి చేరుకున్నారు. అదే విధంగా డల్లాస్ లో ఉన్న తెలుగు వారు అమెరికా నుంచి వస్తున్న వారందరికీ ఆతిథ్యమిచ్చారు. కెసిఆర్ పాలనలో తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలు, అమలు చేసిన వినూత్న విధానాలతో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్‌గా ఎదిగిందన్నారు. కెసిఆర్ నాయకత్వంలో, కెటిఆర్ దూరదృష్టితో తెలం గాణ ఇంటి పార్టీ బిఆర్ఎస్ మరోసారి అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలపగలదని గట్టి విశ్వాసం కనబర్చారు. ఈ రజతోత్స వం ఒక కొత్త ఉద్యమానికి నాంది పలకాలన్నారు. బిఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ సమావేశం ఏర్పాట్లను ఎన్ఆర్ఐ కోఆ ర్డినేటర్ మహేశ్ బిగా ల, బిఆర్ఎస్ యుఎస్ఎ అడ్వైజరీ చైర్మన్ మహేశ్ తన్నీరు, స్థానిక బిఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు పరిశీలించారు. అమెరికాలో నిర్వహించే రజతోత్సవ సభ బిఆర్ఎస్ చరిత్రలో మైలురాయిగా నిలిచిపోతుందన్నారు.

# కవిత రాజకీయ దారేటు?


(మొదటి పేజీ తరువాయి)..



భావిస్తున్నారు. తెలంగాణ రాజకీయాలు సెంటిమెంట్ స్థానిక సమస్యలు, ఉద్యమ నేపథ్యంతో ఎక్కువగా ముడిపడి ఉంటాయి. నాయకుల వ్యక్తిగత గుర్తింపు వారసత్వ రాజకీయాలను ప్రభావితం చేస్తుం టాయి. కెసిఆర్ కుమార్తెగా రాజకీయ రంగ ప్రవేశం చేసిన అనంతరం ఆమె తెలంగాణ జాగృతి సంస్థ వ్యవస్థాపకురాలిగా తెలంగాణ ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించిన నాయకురాలిగా గుర్తింపు పొందారు. కవిత లేఖతో 2023లో జరిగిన ఎన్నికల అనంతరం టిఆర్ఎస్ పార్టీకి 39 సీట్లు పరిమితమైన అనంతరం టిఆర్ఎస్ పార్టీలో అంతర్గత విభేదాలు ఘర్షణలు ఉన్నా యని ఊహగానాలను టిఆర్ఎస్ పార్టీని రాజకీయంగా దెబ్బతీసేందుకే ఒక వ్యూహంలో భాగంగా చేస్తున్న ప్రచారమని కొట్టిపారేస్తున్నారు. టిడిపి బిజెపి జనసేన కలిసి జరగబోయే స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు కవితను గేసి కొత్త పార్టీ పెట్టిస్తే లబ్ధి పొందవచ్చునని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భావిస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఈ నాటకంలో కవితను పావుగా చేసుకుని కొత్త పార్టీ పెట్టే విధంగా ప్రేరేపిస్తే, బిఆర్ఎస్‌లో ఉన్న క్యాడర్ నాయకు లను తీసు కొని లబి పొందువచ్చని భావిస్తున్న తరుణం లో కవిత ధైర్యం చేసి తెలంగాణలో కొత్త పార్టీని రాజకీయ విశ్లేషకు లు అనుకుంటున్నట్లు ఈనెల 9న స్థాపించకపోవచ్చునని భావిస్తున్నారు.

# రైల్వే ట్రాక్‌పై కూలిన బ్రిడ్జి.. ఏడుగురు దుర్మరణం

**హైదరాబాద్ :** రష్యాలోని ఉక్రెయిన్ సరిహద్దుల్లో ఘోర ప్రమాదం జరిగింది. పశ్చిమ బ్రయాన్‌స్క్ ప్రాంతంలో రైల్వే ట్రాక్‌పై వంతెన కుప్పకూలింది. అదే సమయంలో మాస్కో నుంచి క్లిమోవ్ వెళ్తున్న ప్యాసింజర్ రైలు పట్టాలు తప్పింది. దీంతో ఏడుగురు మరణించారు. మరో 30 మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో రైలు లోకో పైలట్ కూడా ఉన్నరని రిజినల్ గవర్నర్ అలెగ్జాండర్ జోగోమాజ్ వెల్లడించారు. ఎమర్జెన్సీ సర్వీసెస్ హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నాయని, సహాయక చర్యలు చేపట్టాయని తెలిపారు. ఫెడరల్ హైవే సమీపంలో రైలు పట్టాలు తప్పిందని పేర్కొన్నారు. ప్రభుత్వ వర్గాలు షేర్ చేసిన ఫొటోల్లో రైలుపై వంతెన కాంక్రీట్ ముక్కల పడిపోవడంతో.. బోగీలు చెల్లాచెదురుగా పడిపోయినట్లు ఉన్నాయి.



# ఒకేసారి మూడు నెలల రేషన్ షురూ

(మొదటి పేజీ తరువాయి)..

### రాష్ట్రంలో ఆరు లక్షల టన్నుల బియ్యం అవసరం



రాష్ట్రంలో దాదాపు 90లక్షల ఫుడ్ సెక్యూరిటీ కార్డులు(రేషన్ కార్డులు) ఉన్నాయి. వీటి కింద 2.85 కోట్ల మంది రేషన్ లబ్ధిదారులు ఉన్నారు. ఉచిత సన్నబియ్యం పథకం కింద రేషన్ కార్డులో ఉన్న ఒక్కొక్క లబ్ధిదారుడికి ఆరు కిలోల బియ్యం ఇస్తున్నారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం ఐదు కిలోలు, రాష్ట్ర ప్రభుత్వం ఒక కిలో చొప్పున వాటా ఉంటుంది. ప్రస్తుతం నెలకు దాదాపు 1.9 లక్షల టన్నుల బియ్యం పంపిణీ అవుతుంది. జూన్ ఒకటో తేదీ నుంచి తెల్ల రేషన్ కార్డు హోల్డర్లకు మూడు నెలలకు సరిపడే విధంగా సన్నబియ్యం ఇచ్చేందుకు సుమారు 6 లక్షల టన్నుల సన్న బియ్యం అవసరం అవుతుంది. మేరకు మండల స్థాయి స్టాక్ పాయింట్లకు, అక్కడి నుంచి డీలర్లకు సన్న బియ్యంతో పాటు గోధుమలు, చక్కెర సరఫరాకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం ఆహార భద్రత కార్డుదారులకు ఒక్కొక్కరికి నెలకు ఆరు కిలోల సన్నబియ్యం అందుతున్నది. ఇకపై మూడు నెలలకు కలిపి జూన్ నెల నుంచి ఒక్కొక్క లబ్ధిదారుడికి 18 కిలోల సన్నబియ్యం పంపిణీ జరుగుతుంది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో జూన్, జూలై, ఆగస్టు కోటా బియ్యం పంపిణీ ప్రారంభమైంది. జిల్లాలో 34,535 మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని పంపిణీ చేసేందుకు కార్యాచరణను సిద్ధం చేశారు. జూన్, జూలై, ఆగస్టు నెలల కోటా బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేస్తు న్నారు. కేంద్ర ప్రభుత్వం సూచనల మేరకు జూన్ 1 నుంచి 30వ తేదీలోపు పంపిణీ పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

# భారీ వర్షాలు.. ఎనిమిది మంది మృతి

హైదరాబాద్: అస్సాంలో భారీ వర్షాలు కొనసాగుతున్నాయి. వరదలు, కొండచరియలు విరిగిపడటం వలన ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారని అధికారులు ఆదివారం ధృవీకరించారు. రాష్ట్ర వ్యాప్తంగా రోడ్డు, రైలు సేవలకు అంతరాయం కలిగింది. ఈ వరదల కారణంగా 15కి పైగా జిల్లాల్లో 78,000 మందికి పైగా ప్రజలు ప్రభావితమయ్యారు. బ్రహ్మపుత్ర, బరాక్ సహా పది ప్రధాన నదులు ప్రమాద స్థాయిని మించి ప్రవహిస్తున్నాయని కేంద్ర జల సంఘం హెచ్చరికలు జారి చేసింది. ఈ మేరకు రాష్ట్రానికి 'ఆరెంజ్ బులెటిన్' జారీ చేసింది.



# రష్యా ఎయిర్‌బేస్‌పై ఉక్రెయిన్ దాడులు



(మొదటి పేజీ తరువాయి)..

40 కు పైగా యుద్ధ విమానాలు దెబ్బతిన్నాయని ఉక్రెయిన్ మీడియా తెలిపింది. రష్యాలోని మరికొన్ని లోతట్టు ప్రాంతాల్లోని సైనిక స్థావరాలను కూడా ఎంచుకుని ఉక్రెయిన్ ఈ దాడికి పాల్పడింది. ఇటీవలి కాలంలో రష్యా కీవ్ ఇతర ప్రాంతాలపై భీకర స్థాయిలో డ్రోన్ల దాడులకు పాల్పడుతూ , ఉక్రెయిన్‌కు భారీ నష్టం కలిగిస్తోంది. ఈ దశలోనే ఉక్రెయిన్ తమ భూభాగానికి వేల మైళ్ల దూరపు మారుమూల రష్యన్ ప్రాంతాలను ఎంచుకుని దాడులకు దిగడం కీలక పరిణామం అయింది. పైగా సైబీరియా ప్రాంతంపై ఉక్రెయిన్ దాడి జరపడం ఇదే తొలిసారి.

# సీఎంకి ఎమ్మెల్సీ కవిత బహిరంగ లేఖ

(మొదటి పేజీ తరువాయి)..



నిబంధనలు పెట్టారు. కానీ ఆ స్పెసిఫికేషన్స్ ఉన్న వాహనాలను విక్రయించే డీలర్లు హైదరాబాద్‌లో కేవలం ఇద్దరే ఉన్నారని అన్నారు. ఒక విదేశీ సంస్థకు చెందిన వాహనాలు మాత్రమే ఈ పనుల కోసం వినియోగించేలా నిబంధనలు రూపొందిం చారని వెల్లడించారు. ఆ సంస్థకు హైదరాబాద్ రెండు షోరూములు మాత్రమే ఉన్నాయి.. ఆ షోరూంలో నిర్వాహకులు తెలంగాణకు చెందిన కాంట్రాక్టర్లతో ఎంఓయూ చేసుకునేందుకు ససేమిరా అంటున్నారు.. తెలంగాణ కాంట్రాక్టర్లు కర్ణాటక షోరూముల డీలర్ల నుంచి ఎంవోయూలు తెచ్చుకున్నా.. వాటి ఫిజికల్ కాపీలు తక్కువ వ్యవధిలో తెచ్చి ఇవ్వాలని అధికారులు ఒత్తిడి తెస్తున్నారని తెలిపారు.

ఇప్పటి వరకు జీహెచ్ఎంసీలోని 150 వార్డులకు వేర్వేరుగా టెండర్లు పిలిచేవారని, ఇప్పుడు తొమ్మిది జోన్‌ల వారీగా మాత్రమే టెండర్లు పిలవడంతో తెలంగాణ కాంట్రాక్టర్లకు నష్టం వాటిల్లుతోందని పేర్కొన్నారు. అధికారులు పేర్కొన్న స్పెసిఫికేషన్స్ కూడిన వాహనాల్లో ఒక క్యూబిక్ మీటర్ మెటీరియల్ కూడా తరలించడం సాధ్యం కాదన్నారు. గతంలో ఇందుకు వినియోగించిన వాహనాల్లో రెండు నుంచి మూడు క్యూబిక్ మీటర్ల మెటీరియల్ తరలించేవారని గుర్తుకు చేశారు. అధికారులు ఒక సంస్థకు, రెండు కాంట్రాక్టు ఏజెన్సీలకు లబ్ధి చేకూర్చేలా నిబంధనలు మార్చడంతో ఒక్కో ఏడాదికి రూ.5.85 కోట్ల అదనపు భారం పడుతుందని తెలిపారు. కాబట్టి ఈ టెండర్లను వెంటనే రద్దు చేసి.. గతంలో మాదిరిగా వార్డుల వారీగా టెండర్లు పిలిస్తే 150 మంది స్థానిక కాంట్రాక్టర్లకు ఉపాధి లభిస్తుందని సూచించారు.

# జిహెచ్ఎంసిలో మాన్‌సూన్ ఎమర్జెన్సీ

### ఇన్‌స్టంట్ రిపేర్ టీమ్స్ టెండర్లు రద్దు చేయాలి

### అక్రమాలకు తావిస్తోన్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

### సిఎం రేవంత్ రెడ్డికి ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత లేఖ




హైదరాబాద్ : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి)లో మాన్ సూన్ ఎమర్జెన్సీ టీమ్స్, ఇన్‌స్టంట్ రిపేర్ టీమ్స్ టెండర్లను రద్దు చేసి వార్డుల వారీగా మళ్లీ టెండర్లు నిర్వహించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈమేరకు ఆదివారం సిఎం రేవంత్ రెడ్డికి ఆమె బహిరంగ లేఖ రాశారు. జిహెచ్ఎంసిలోని 150 డివిజన్లలో మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్, ఇన్‌స్టంట్ రిపేర్ టీమ్స్‌కు సంబంధించిన పనులు చేపట్టేందుకు పిలిచిన టెండర్లలో స్థానిక కాంట్రాక్టర్లకు నష్టం కలుగుతోందని లేఖలో పేర్కొన్నారు. ఈ పనులు చేపట్టేందుకు వినియోగించే వాహనాల్లో కొన్ని స్పెసిఫికేషన్స్ ఉండాలనే నిబంధనలు పెట్టారని ఆ స్పెసిఫికేషన్స్ ఉన్న వాహనాలను విక్రయించే డీలర్లు హైదరాబాద్‌లో ఇద్దరే ఉన్నారని వివరించారు. టెండర్లలో పాల్గొన్న స్థానిక కాంట్రాక్టర్లకు ఆయా డీలర్లు వాహనాలు సరఫరా చేసేందుకు సమ్మతి ఇవ్వకపోవడంతో వారు కర్ణాటక డీలర్ల నుంచి ఎంఒయు తీసుకొని టెండర్లలో పాల్గొన్నారని తెలిపారు. ఆ కాంట్రాక్టర్లు ఎంఒయుకు సంబంధించిన ఫిజికల్ కాపీలు సమర్పించడానికి జిహెచ్ఎంసిలోని కొందరు అధికారులు తగినంత సమయం ఇవ్వడం లేదని.. మెడపైకి కత్తి పెట్టి కొన్ని గంటల వ్యవధిలోనే కాపీలు సమర్పించాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఫిజికల్ కాపీలు సమర్పించలేదనే సాకు చూపించి స్థానిక కాంట్రాక్టర్లను టెండర్లలో డిస్ క్వాలిఫై చేసి తాము ముందే ఒప్పందం కుదుర్చుకున్న రెండు సంస్థలకు లబ్ధి చేకూర్చేలా కొందరు అధికారులు ప్రయత్నం చేస్తున్నారని ప్రచారంలో ఉన్నదని తెలిపారు. ఈ పనుల కోసం గతంలో వినియోగించిన వాహనాల ద్వారా రెండు, మూడు క్యూబిక్ మీటర్ల మెటీరియల్ తరలించే అవకాశం ఉండేదని, ఇప్పుడు జిహెచ్ఎంసి జారీ చేసిన టెండర్ నోటిఫికేషన్‌లో పేర్కొన్న స్పెసిఫికేషన్స్ ఒక విదేశీ కంపెనీకి చెందిన వాహనాలకు మాత్రమే ఉన్నదని పేర్కొన్నారు.ఆ వాహనాల్లో ఒక క్యూబిక్ మీటర్ మెటీరియల్ కూడా తరలించడం సాధ్యం కాదని మీడియాలో కథనాలు వచ్చాయన్నారు. కేవలం ఆ కారణంతోనే ఒక ఏడాదికి గతంలో అయ్యే వ్యయం రూ.5.40 కోట్లు అయ్యే వ్యయం రెట్టింపు కన్నా ఎక్కువగా పెరిగి రూ.11.25 కోట్లకు చేరిందని, అంటే ఏటా రూ. 5.85 కోట్ల ప్రజాధనం అధనంగా ఖర్చు చేయాల్సి ఉంటుందని తెలిపారు. మున్సిపల్ శాఖను ముఖ్యమంత్రి చూస్తున్నందున ఆ శాఖ పరిధిలోని జిహెచ్ఎంసి టెండర్లలో తెలంగాణ బిసి కాంట్రాక్టర్లకు అన్యాయం జరుగకుండా చర్యలు చేపట్టాలని కోరారు. వెంటనే మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్, ఇన్ స్టంట్ రిపేర్ టీమ్స్ టెండర్లను రద్దు చేసి గతంలో మాదిరిగా వార్డుల వారీగా మళ్లీ టెండర్లు పిలిస్తే 150 మంది కాంట్రాక్టర్లకు ఉపాధి కలుగుతుందన్నారు. దీనికి విరుద్ధంగా సిహెచ్ఎంసి జోన్‌ల వారీగా టెండర్లు పిలవడంతో తొమ్మిది టెండర్లు మాత్రమే దాఖలు చేసే అవకాశం లభించిందని, ఆ తొమ్మిది టెండర్లను కూడా రెండు సంస్థలకే కట్టబెట్టే ప్రయత్నం జరుగుతోందని పేర్కొన్నారు. జిహెచ్ఎంసిలో టెండర్ల పేరుతో ప్రజాధనం దుర్వినియోగానికి ప్రయత్నిస్తోన్న వారిపై చర్యలు తీసుకోవాలని ఎంఎల్‌సి కవిత డిమాండ్ చేశారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999